**కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాగార్జున**

**హైదరాబాద్,అక్టోబర్ 02:**
మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను నటుడు నాగార్జున ఖండించారు. తన కుటుంబం పట్ల కొండా సురేఖ ఆరోపణలు అసంబద్ధం, అబద్ధమని మండిపడ్డారూగ చైతన్య, సమంత కాకుండా చాలా మంది హీరోయిన్లు తొందరగా పెళ్లి చేసుకోవడానికి కెటిఆర్ కారణమని దుయ్యబట్టారు.


# నిజం చెప్తాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


**బ్యూటీ ఫికేషన్ కాదిది. లూటిఫికేషన్ ఇది రేవంత్‌కు కెటిఆర్ చురకలు**

**హైదరాబాద్,అక్టోబర్ 02:**
ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదని, లూటిఫికేషన్ అని రేవంత్ రెడ్డికి చురక అంటించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . మూసీ ప్రాజెక్టుపై కనీసం ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదన్నారు. సుందరీకరణ కోసం డబ్బు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలన్నారు.


సూర్యాపేట | శుక్రవారం 04 - 10 - 2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 215 | పేజీలు : 4 | వెల: రూ.1/-


## మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేవి క్రీడలే



**హైదరాబాద్,అక్టోబర్ 03:**
ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు అకాడమీని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. చదువే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడాకారులేనని సీఎం అన్నారు. “25ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ఏషియన్ గేమ్స్ సహా ఇతర క్రీడలు నిర్వహించారు. అప్పుడు హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డాం. కానీ, ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్‌లా మారేలా కృషి చేస్తున్నాం. బాక్సింగ్‌లో రాణిస్తున్న నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చి.. ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేశాం. గతంలో రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారుల కుటుంబాలను ఆదుకుంటాం.

# రేషన్ కార్డ్ ఔట్ ఫ్యామిలీ కార్డ్ ఇన్







- డిజిటల్ కార్డు.. ఫ్యామిలీకి రక్షణ కవచం
- ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు
- కంటోన్మెంట్‌లో కుటుంబ డిజిటల్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 03:**
సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్‌కార్డు కోసం గత పదేళ్లు ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగారన్నారు. సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్‌లో కుటుంబ డిజిటల్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి కుమారుల ఫాంహౌస్‌లు కూల్చాలా? వద్దా? చెప్పాలని ప్రశ్నించారు. అవి కూల్చుతామనే పేదలను అడ్డుపెట్టుకుని ధర్నాలు, దీక్షలు చేస్తున్నారన్నారు. “మూసీని అడ్డంపెట్టుకుని ఎంతకాలం బతుకుతారు.. హైదరాబాద్‌లో మీ భరతం పడతాం” అని భారాసను ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. “కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారు. కొత్తగా రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదు. సంక్షేమ పథకాల అమలుకు డిజిటల్ కార్డులు అవసరం. ప్రతి పేదవాడికీ కార్డు అందించాలనే లక్ష్యంతో ఉన్నాం. రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్‌కు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుంది. ఇది కుటుంబానికి రక్షణ కవచం. దీనిలో ఆరోగ్యపరమైన వివరాలు కూడా పొందుపరుస్తాం. గతంలో ఏ వైద్యం అందింది.. ఏ మందులు వాడారు అనేది వైద్యులకు సులభం గా అర్థమవుతుంది. గ్రామాల నుంచి ఉపాధి కోసం పట్టణాలు, నగరాలకు వచ్చిన పేదలు ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకునే వెసులుబాటు కలుగుతుంది. నియోజకవర్గానికి రెండు చోట్ల దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నాం. దీనిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు సరిదిద్దుతాం” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారం కోల్పోవడంతో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని పరోక్షంగా కేటీఆర్, హరీశ్‌రావును ఉద్దేశించి సీఎం అన్నారు. “నిరుద్యోగుల ఉసురు పోసుకు న్నారు.. అందుకే మీ ఉద్యోగం వారు తీశారు. అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో 30 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చాం.

డిసెంబర్‌లోపు మరో 30వేలకు పైగా ఇవ్వాలని నిర్ణయించాం. టీచర్ల నియామకాలు చేపట్టబోతున్నాం. త్వరలో ఎల్బీ స్టేడియంలో 11వేల మందికి నియామక పత్రాలు ఇవ్వబోతున్నాం. హైదరాబాద్‌లోని ట్రాఫిక్, వరద సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతుంటే బావ, బావమరిది బురదచల్లుతూ తిరుగుతున్నారు. కిరాయి మనుషులతో మీరు చేసే హడావిడిని తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తోంది. జరిగిందని ఏడుస్తున్నారు కదా.. రాష్ట్రాన్ని దోచుకున్న నిధులు రూ.1500 కోట్లు మీ పార్టీ ఖాతాలో ఉన్నాయి. వాటి నుంచి రూ.500 కోట్లు మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు పంచిపెట్టండి. అధికారంలోకి రాక ముందు వేసుకునేందుకు మీకు చెప్పులు కూడా లేవు కదా.. ఈరోజు పార్టీ ఖాతాలోకి రూ.1500 కోట్లు ఎలా వచ్చాయి. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరగలేదా? ఆరోజు ఎందుకు సూచనలు చేయలేదు? ప్రత్యామ్నాయంగా ఏం చేయాలో చెప్పండి. వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మూసీ పరివాహక ప్రాంత పేదలకు 15వేల ఇళ్లు కేటాయింపునకు ఆదేశాలు ఇచ్చాం.



## పిచ్చోడి చేతిలో రాయిలా రాష్ట్రంలో రేవంత్ పాలన

**హరీశ్‌రావు ఘాటు విమర్శ**




**హైదరాబాద్,అక్టోబర్ 03:**
రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. ‘రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా’ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళతెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ’ గరీబీ హఠావో అంటే రేవంత్ కిసాన్ హఠావో’ అంటున్నారని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు.


# ముదురుతున్న ‘కొండా’ వ్యాఖ్యల చిచ్చు

- కోర్టులో కేసు వేసిన నాగార్జున
- కొండా సురేఖపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్,అక్టోబర్ 03:**
తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.. హీరో నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపగా.. తాజాగా హీరో నాగార్జున నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది. కొండా సురేఖ వ్యాఖ్యలపై నాగార్జున కోర్టులో పరువునష్టం దావా వేయగా.. బీఆర్ఎస్ మహిళా నేతలు సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరోవైపు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సురేఖ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ ప్రధాన తారలంతా మంత్రి సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం సినీ పరిశ్రమలోని వ్యక్తులను టార్గెట్ చేయడం సరికాదని పలువురు సినీ రంగ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.



## సమంతపై నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా:కొండా



**హైదరాబాద్,అక్టోబర్ 03:**సమంత, నాగచైతన్యల విడాకులకు కేటీఆర్ కారణమని.. కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారంగా మారాయి. దీంతో తెలుగు సినిమా ఇండస్ట్రీలోని ప్రముఖులు ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దీంతో తన వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కొండా సురేఖ.. సమంతపై తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

## ఫోర్త్‌సిటీలో కాంగ్రెస్ చేస్తోంది రియల్‌ఎస్టేట్ వ్యాపారం!

**-ఈటల సెన్సేషనల్ కామెంట్స్**

**హైదరాబాద్,అక్టోబర్ 03:**
కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం లేనప్పుడు ఒకలాగా ఉన్నప్పుడు మరొకలాగా మాట్లాడు తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ఉందని ధ్వజమెత్తారు. గురువారం ఇందిరా పార్క్ వద్ద ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ఈటల హాజరై వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల్, భువనగిరి అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి ఎన్నికల ముందు చెప్పిన వాటిని ఇప్పుడు అమలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని గుర్తు చేశారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కేంద్రానికి సంబంధం ఉందంటే నేనే ముందు ఉండి రైతుల పక్షాన కేంద్రంతో మాట్లాడి సహాయం చేయించే బాధ్యత నాది అన్నారు. 5 కోట్ల రూపాయల ఇళ్లు కూలగొట్టి 5 లక్షల రూపాయల పరిహారం ఇస్తామంటున్నారు. భూములు సేకరించేటప్పుడు స్థానికుల అభిప్రాయం సేకరించరా? అని ప్రశ్నించారు. రెండు ఎకరాల భూమి తీసుకుని రెండు లక్షల రూపాయలు ఇస్తే ఆ రైతు పరిస్థితి ఏంటీ? ఇలా చేస్తే రైతులు బిచ్చగాళ్లు అవుతారని, గజ్వేల్ లో 19 గ్రామాలు ఖాళీ చేసిన వారి పరిస్థితి దయనీయంగా మారింది. కొంత మంది ప్రజలు అడ్డామీది కూలీలుగా మారారన్నారు. భూ మి ఉంటే భద్రత, భరోసా అన్న ఈటల.. భూమి లాక్కోని రోడ్డుమీద పడేస్తే ఊరుకోవడానికి ఇది నిజాం సర్కార్ కాదు ఇది రజాకార్ సర్కార్ కాదన్నారు. రైతులు దగా పడుతుంటే చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఫోర్త్ సిటీలో అధికార పార్టీ నేతలు భూములు రైతుల నుంచి లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, అధికార పార్టీ నేతలు రైతుల పొట్టకొట్టి వేలకోట్ల రూపాయలు సంపాది స్తున్నారని ఆరోపించారు. ఎంత గొప్ప పదవీలో ఉన్నామన్నది ముఖ్యం కాదు, ప్రజలకు ఎంత గొప్ప సేవ చేశామన్నది ముఖ్యమన్నారు.



## మీ రాజకీయ ప్రయోజనాల కోసం నా పేరు వాడొద్దు: రకుల్

**హైదరాబాద్,అక్టోబర్ 03:**
తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌నుఉద్దేశించి విమర్శలు చేసే క్రమంలో ఆమె తీవ్ర పదజాలం ఉపయోగించారు.సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను కూడా తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో రకుల్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. కేటీఆర్ కారణంగా కొందరు హీరోయిన్లు త్వరగా పెళ్లి చేసుకుని ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోయారని ఆరోపించారు. ఈ సందర్భంగా రకుల్ ప్రీత్‌సింగ్ పేరును కూడా ప్రస్తావించారు. అంతకాదు, సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను కూడా తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో రకుల్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. తనకు ఏ వ్యక్తి/రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటించారు. సృజనాత్మకత, వృత్తి నిపుణతకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ అందమైన తెలుగు ఇండస్ట్రీలో నాది గొప్ప ప్రయాణం. ఇప్పటికీ ఇండస్ట్రీతో సత్సంబంధాలు కలిగి ఉన్నాను.

ఒక మహిళ గురించి దారుణమైన, దుర్మార్గమైన నిరాధార ఆరోపణలు చేయడం విని బాధగా అనిపించింది. బాధ్యతా యుతమైన స్థానంలో ఉన్న మరో మహిళ ఇలా వ్యాఖ్యానించడం మరింత బాధించింది. హుందాగా వ్యవహరించాలనే ఉద్దేశంతోనే మేమంతా నిశ్శబ్దంగా ఉన్నాం. కానీ, అదే మా బలహీనత అనుకోవద్దు. నేను రాజకీయాలకు దూరంగా ఉండే వ్యక్తిని. నాకు ఏ వ్యక్తి/రాజకీయ పార్టీతో సంబంధం లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం నా పేరును ఉపయోగించవద్దని కోరుతున్నా. నటులు, సృజనాత్మకత కలిగిన వ్యక్తులను రాజకీయాలకు దూరంగా పెట్టండి. వార్తల్లో నిలిచేందుకు వారి పేర్లను వాడుకొని కల్పిత కథనాలను సృష్టించవద్దు –సినీ నటి రకుల్ ప్రీత్‌సింగ్



# గుంటి శ్రీనివాస్ ను పరామర్శించిన కల్లూరి రామచంద్ర రెడ్డి



రాజాపేట,అక్టోబర్4 (నిజంచెపుతాం)

రాజపేట మండలం కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి( చదువు) కమలమ్మ అనారోగ్యంతో మరణించగా. వారి కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లా కొండల్ రెడ్డి, మీస మల్లయ్య,కాకల్లా రామచంద్రం, చెట్కూరి అంజయ్య, గుల్లన తిరుమలేష్, మీసా వెంకటేష్ (ఈటీవీ), పారిశ్రామికవేత్త చెల్మెడివెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.


## కృత్రిమ కాలుకు సహకారం అందిస్తానన్న ఏజెఆర్



వలిగొండ అక్టోబర్ 3 (నిజం చెపుతాం)

యాదాద్రి భువన గిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రానికి చెందిన జోర్క వెంకటేశం కు ఇటీవల అనారోగ్య కారణాల వల్ల కాలులో రక్తం గడ్డ కట్టి ఇన్ఫెక్షన్ సోకడంతో ఒక కాలు తీసివేయగా ఆ సమాచారం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి అక్కడే కూర్చుని డాక్టర్లకి ఫోన్ చేసి మాట్లాడి, బాధితుడికి మనోధైర్యాన్ని కల్పించి కృత్రిమ కాలు ఏర్పాటుకు ఎంత ఖర్చైనా తాను భరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తను జీవన భృతి పొందేందుకు సహకరిస్తానని తెలిపారు. బాధితుని తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, విక్రమ్, గనేబోయిన నరసింహ, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 42వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం.. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు చేపట్టిన పరిశుభ్రతా కార్యక్రమం



మిర్యాలగూడ అక్టోబర్ 3(నిజం న్యూస్).

42వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు పురపాలక అధికారులు, స్థానిక నాయకుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమగాని శ్రీనివాస్ వార్డు ఇంఛార్జిగా పాల్గొని, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై ప్రజలను అవగాహన కల్పించారు.సోమగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రతి వ్యక్తికి సంబంధించి ఉండాల్సిన ఒక ముఖ్య బాధ్యత. తమ పరిసరాలను పరిశుద్ధంగా ఉంచుకోవడం వలన కేవలం మన ఊరు మాత్రమే కాకుండా, మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. నీళ్లు నిల్వ ఉండకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దూరంగా ఉంటాయి. ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గమనించి, పరిశుభ్రతను తమ జీవితాల్లో భాగంగా చేసుకోవాలి" అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు తమ పరిసరాలను శుభ్రపరచడంలో ముందుకు వచ్చి స్వచ్ఛభారత్ లో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పరిశుభ్రతపై మరింత అవగాహన కలగడం, ప్రజల్లో చైతన్యం పెరగడం జరిగిందని కార్యసాధకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రేణి కార్యకర్తలు, సామాన్య ప్రజలు.ప్రధాన ప్రయోజనాలు: పరిశుభ్రత వలన వ్యాధులు తగ్గిపోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందించడం, సామాజిక పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం.

# మిర్యాలగూడలో సాగర్ రోడ్ అక్రమాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్..ట్రాఫిక్ అంతరాయం నివారణలో పోలీసుల కృషి



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

వివరాలు:మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి టూ టౌన్ పియస్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. స్థానికుల నుండి వచ్చిన ఫిర్యాదుల ప్రకారం, సాగర్ రోడ్ పై తోపుడు బండ్లతో రోడ్లను ఆక్రమించడం వల్ల వాహనదారులు, పాదాచారులు సకాలంలో వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో, ట్రాఫిక్ సిబ్బంది మరియు పియస్ సిబ్బంది కలిసి, రోడ్డుకు అంతరాయం కలిగిస్తున్న తోపుడు బండ్లను పక్కకు జరిపించి, ట్రాఫిక్ సౌకర్యం కల్పించారు. ప్రత్యేకంగా, కొన్ని దుకాణాల ముందు వాహనాలు ఇష్టారీతిన నిలిపివేయడం వలన ఇబ్బందులు ఉన్నాయని పోలీసులు గుర్తించారు. ఆ దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేయబడినట్లు ఇన్స్పెక్టర్ పి. నాగార్జున తెలిపారు.

'వాహనాలను క్రమపద్ధతిలో పార్క్ చేయకుంటే కేసులు నమోదు చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక, ఆటోలు కూడా ఇష్టారీతిన నిలిపి వేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఆటో డ్రైవర్ లు కూడా క్రమపద్ధతిలో ఆగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇట్లు పి. నాగార్జునఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మిర్యాలగూడ టూ టౌన్

# బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న సిద్ధు యువసేన మిర్యాలగూడ ఆత్మీయంగా అమ్మవారికి పూజలు



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్).

మటూర్ గ్రామంలో ఉన్న బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ఇటీవల సిద్దు యువసేన మిర్యాలగూడ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సిద్దు యువసేన ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపతో జనాలు సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు విస్తారంగా పండాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా సిద్దు యువసేన ప్రతినిధులు మాట్లాడుతూ, "బంగారు మైసమ్మ తల్లి దీవెనలు అందరిపైన ఉండాలని, అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నాను. ఈ ప్రాంత ప్రజలకు మంచి పంటలు, ఆర్థిక సిరులు చేకూరాలని ప్రార్థించాం" అని చెప్పారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో సిద్దు యువసేన సభ్యులు పాల్గొని అమ్మవారికి తమ విధేయతను చాటుకున్నారు.

## కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలి



బి.ఆర్.ఎస్ .పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు.

నేరేడుచర్ల, అక్టోబర్ 3 (నిజం చెపుతాం న్యూస్):

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె . టి .ఆర్ . పై చేసిన

కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక అనవసరమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కొండా సురేఖను క్యాబినేట్ నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పూటకోక పార్టీ మారే వారు పదవి లేకపోతే ఉండలేని వారు ప్రజల్లో ఎదో గుర్తింపు కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, వారు చేసిన వ్యాఖ్యలను ప్రజలంతా గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు






చౌటుప్పల్ అక్టోబర్ 3(నిజం చెపుతాం):


చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నరాత్రోత్సవాల లో భాగంగా భవాని యూత్ అసోసియేషన్ మరియు గాంధీ పార్క్, మార్కండేయ గుడిలో ఏర్పాటుచేసిన శ్రీ బాలాత్రిపుర సుందరి అమ్మవారి పూజా కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు–సంధ్య దంపతులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు బొబ్బిల్ల మురళీ,డాక్టర్ స్వేత ప్రియాంక సుధీర్, వరగంటి రాజేందర్, మహేందర్,బొబ్బిల్ల సుభాష్,మునుకుంట్ల సత్యనారాయణ, చింతకింది అంజయ్య, దేపరాజు,ముత్యాల హనుమంత్ రెడ్డి, తాడూరి పరమేష్, సంధగల్ల నాగరాజు, చింతల తిరుమలరెడ్డి, ఉడుగు రమేష్,జక్కర్తి శేఖర్,వర్కాల లింగస్వామి,తుర్మెళ నరేందర్ రావు,గోషిక నరసింహ,బావనఋషి, బడుగు జయప్రకాశ్, గోషిక బాలరాజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

**వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం.**

**విజయదుర్గా ఆలయంలో ప్రత్యేక హెూమాలు, అబిషేకాలు.**





నేరేడుచర్ల, అక్టోబర్ 3( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా స్థానిక విజయదుర్గ, –అన్నపూర్ణవిశ్వేశ్వర ఆలయ ప్రాంగణాలలో ప్రత్యేక వేధికను ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాన్ని ఉంచారు. అంతక ముందు దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోని పుర వీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. విజయదుర్గా ఆలయంలో తొలి రోజు అమ్మవారిని శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా –అలకంఠించారు. ఆలయ పూజరులు మొలుగు శ్రీనివాసచార్యులు సాంప్రదాయ బద్దంగా అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేయగా ఎస్ఐఐ రవిందర్ నాయక్ ఉత్సవాలను ప్రారంబించారు. విజయదుర్గా ఆలయంలో ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అననపూర్ణవిశ్వేశర ఆలయంలో దుర్గామాత బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చించగా ఉగ్రదండి శివప్రసాద్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిదిలోని నర్సయ్యగూడెంలోని దుర్గామాత మండపం వద్ద వేడుకులను మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరతప్రారంబించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు కొణతం ఆదిరెడి, రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం చిన్న వెంకటరెడ్డి, రాచకొండ రాంమోహన్రావు, నాగండ్ల శ్రీధర్, పాండు నాయక్ కట్టా గణేశ రెడ్డి మానుకొండ మాదవరెడ్డి, తాళ్ళ సూరేశ్ రెడ్డి, యారవ సురేశ్, కర్రి సూర్యనారాయణ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, చిత్తలూరి సైదులు, కొణతం కృష్ణారెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, అరె కృష్ణారెడ్డి, , బాల వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, శంకర్ రెడ్డి రాము కిషోర్ తదితరులు ఉన్నారు.

# నేడు ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం చేయనున్న చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,అక్టోబర్ 3 (నిజంచెపుతాం):

నేడు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రాజు చేతుల మీదుగా ఏ ఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం కానుంది.ఈ సందర్భంగా ప్రోప్రేటర్ చెరుకు రాకేష్ గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి ఉండడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న యువకుల కోసం ఈ యొక్క ఏఆర్ బాక్స్ క్రికెట్ స్టేడియంను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ దేవస్థానంకు ఎదురుగా ఉన్న హెచ్ఎండిఏ వెంచర్ పక్కన ప్రారంభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా యువకులు ఈ బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని



వినియోగించుకోవాలని కోరారు.ఈ ప్రారంభోత్సవానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ఉదయం10:00 గంటలకు ప్రారంభిస్తారని తెలియజేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూర్ జైపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్3(నిజం చెపుతాం):

సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,ఆయనను కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో రాజకీయ పరిజ్ఞానం ఉన్న ప్రభాకర్ రెడ్డి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలియజేశారు.కార్యక్రమంలో మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో కొనసాగుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 3,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జనగాం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సహకారంతో నిధులు మంజూరు అవడంతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు కొబ్బరి కాయలు కొట్టి ముఖద్వారం ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నిధులు మంజూరు చేయడంతో ఈరోజు పనులు ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తిచేసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారు అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి,ఎస్సీ కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు గొందిగల్ల యాదయ్య,ఉపాధ్యక్షులు గడ్డం అంజయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,గడ్డం పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,గడ్డం వెంకయ్య,కమిటీ సభ్యులు,గడ్డం రవి,చుక్క శంకరయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు,చుక్క ఎల్లయ్య,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం: ఎస్సై ఉపేందర్ యాదవ్



రాజపేట, అక్టోబర్ 3(నిజంచెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారని రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు గురువారం ఆయన మీడియాకు వివరాలు చెప్పారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 293, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెల్లడించారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని తెలిపారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాచకొండ పరిధిలోని అన్ని జోన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరీ అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అందరు సహకరించాలని రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ చెప్పారు.

## నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా చౌగోని రజిత శ్రీనివాస్



అక్టోబర్ 3 నకిరేకల్ ( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ గా 9వ వార్డు కౌన్సిలర్ చెవ్వు గోని రజిత శ్రీనివాస్ ఎన్నిక ఇంచార్జి ఆర్డిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక 16 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ సేవ్ గాని రజిత శ్రీనివాస్ ని ఎన్నుకోవడం జరిగింది చెవు గాని రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ మాకు సహకరించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వార్డు కౌసర్లకు నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి లింగాల వెంకన్న బాచుపల్లి గంగాధర్ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ పాల్గొన్నారు

## కొనుగోటి రాములమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నల్లమోతు సిద్దార్థ



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ 20 వ వార్డుకు చెందిన కొనుగోటి రాములమ్మ వృద్ధాప్యంలో స్వర్గస్తులయినారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెల్సుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ %దీ=నా% యువనాయకులు నల్లమోతు సిద్దార్థ గారు వారు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగడా సంతాపాన్ని తెలిపారు. వారి వెంట మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస రెడ్డి, మాలి ధర్మపాల్ రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. షోయబ్, యర్రమళ్ళ దినేష్, కోల రామస్వామి,రామవతరం, సచిన్ నాయక్, రాజ్ కుమార్, కందగట్ల అశోక్, శ్యామ్ చిలుకూరి, రామకృష్ణ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## మిర్యాలగూడ మండలం యాద్గారి పెల్లి గ్రామంలో 24వ శరన్నవ్రత మహోత్సవం ఘనంగా ప్రారంభం







మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, అక్టోబర్ 3: మిర్యాలగూడ మండలం యాద్గారి పెల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి 24వ శరన్నవ్రత మహోత్సవాలు గ్రామ ప్రజలు మరియు పెద్దల సమక్షంలో ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గాయ ఉపేందర్ రెడ్డి వారు మాట్లాడుతూ, స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరంలో గ్రామం పాడి పంటలు, పశు సంపదతో నిండి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలనే ఆకాంక్షను ఈ శరన్నవరాత్రి పూజల సందర్భంలో వ్యక్తం చేశారు. అమ్మవారి జండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ మహోత్సవం పూజ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలనే సంకల్పంతో ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి పెల్లి మాజీ ఎంపీటీసీ గాయం రజిత, ఫర్ని కరుణాకర్ రెడ్డి, గుంటి శీను, గుంటు గోపి, గుంటి సాయన్న, కంచర్ల దీపు, కంచర్ల సిద్దు, బంటు రామచంద్ర, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, కోటి ఎడ్ల సురేషు, బంటు దేవి, వరప్రసాద్, బంటు రేణుక, గార్లపాడు శ్రీరామ్ రెడ్డి, గంట మన్నెమ్మ, గార్లపాటి రమేష్ రెడ్డి, పగిళ్ల కాశిరాం, చిలకల సైదులు, కొండేటి వెంకన్న తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ శరన్నవరాత్రి ఉత్సవం గ్రామ ప్రజల నడుమ ఒక గొప్ప భక్తి భావంతో, సంప్రదాయ కార్యక్రమాలతో నడుస్తోంది.

## బలహీన వర్గాలకు పెద్దపీట



–గుండు కృష్ణ గౌడ్, బిఎస్పి భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి

వలిగొండ అక్టోబర్ 3 (నిజం చెపుతాం)

బహుజన సమాజ్ పార్టీ ఏర్పాటుచేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమావేశంలో భువనగిరి అసెంబ్లీ ఇంచార్జి గుండు కృష్ణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎలక్షన్లలో బీఎస్పీ పార్టీ నూటికి 90% ఉన్న ఎస్టి, ఎస్సి, బిసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు, సమానత్వ రాజకీయ రిజర్వేషన్లు కల్పించి అన్ని వర్గాలకు బి ఫామ్లు అందజేస్తుందని అన్నారు. వార్డు మెంబర్, సర్పంచి నుండి ఎంపీటీసీ, జెడ్పిటిసి వరకు ప్రజాప్రతినిధులుగా భువనగిరి బహుజన సమాజ్ పార్టీ గెలిపిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి గంధమల్ల లింగస్వామి, జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, వలిగొండ మండలం ఉపాధ్యక్షులు ముప్పిడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవములు వైభవోపేతంగా ప్రారంభం



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

తేదీ 3-10-2024 గురువారం నుండి 12-10-2024 విజయదశమి వరకు శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరపడానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు దేవాలయ కమిటీ తెలిపింది. ఈ సంవత్సరం 20వ వార్షికోత్సవం సందర్భంగా, దేవాలయ ఉత్తర భాగంలో నాలుగు లక్షల రూపాయలతో నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి, వాటిని ప్రత్యేకంగా ప్రారంభించారు.దేవాలయ సన్నిధిలో 50 మంది భక్తులు భవానీ దీక్ష చేపట్టగా, ఈ కార్యక్రమం గురుభవాన్ని కొమ్మన పట్టాభిరామ్ ఆధ్వర్యంలో జరిగింది. భవాని నగర్ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమంగా 'అగ్నిగుండాలు' నిర్వహించబడతాయి, ఈ కార్యక్రమం 7-10-2024 సోమవారం నాడు జరగనుంది. అదే రోజున, అమ్మవారి సన్నిధిలో అన్నసంతర్పణ కార్యక్రమం కూడా ఏర్పాటుచేయబడింది.ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం అమ్మవారి కుంకుమ పూజలు ఘనంగా జరుపబడుతుండగా, భక్తులంతా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. దేవాలయ అధ్యక్షులు: కొమ్మన పట్టాభిరామ్కమిటీ సభ్యులు: అబిమల్ల నర్సయ్య, వనమాల యాదగిరి, రవీంద్ర చారి, వెంకటేశ్వర్లు గౌడ్, నరేందర్, మల్లయ్య, భాస్కర్, శ్రీను, సుజాత, ప్రేమలత, నలిని, లక్ష్మి, పద్మ.ఈ మహోత్సవం విజయవంతం చేయడానికి దేవాలయ కమిటీ సభ్యులు ఎంతో శ్రద్ధతో ఏర్పాట్లు చేస్తున్నారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరుతున్నారు.

## మిర్యాలగూడ శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, ప్రత్యేకంగా దంపతులు సామూహిక పూజలో పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా దేవిని అర్చించి ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రతాప్, కోశాధికారి మట్టయ్య, గురు స్వామి జానకి రాముడు, అరుణ, శారద, పద్మ, భవాని, కళ్యాణి తదితరులు ముఖ్యంగా పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



యాదగిరిగుట్ట,అక్టోబర్4(నిజంచెపుతాం)

శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం యాదగిరిగుట్ట మండలంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. అందంగా అలంకరించిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి.తొలిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో విగ్రహ దాత డొంకెన బాలరాజు, బాలమణి దంపతులు తొలి పూజలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించారు.తొలి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.


## రూరల్ ఎస్సై లోకేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ మండలం రూరల్ ఎస్సై లోకేష్ కుమార్ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు సైదులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొంగరాల కిరణ్, గజ్జి శ్రీనివాస్, వీరబాబు, రోడ్డి జగన్, బొల్లం లింగయ్య, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం ఎస్సై లోకేష్ కుమార్ గారు మాట్లాడుతూ, సన్మానానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సేవలో అంకితభావంతో పనిచేయడమే తన ధ్యేయమని, స్థానిక నాయకులు మరియు ప్రజల సహకారం ఎంతో అవసరమని చెప్పారు.

## మృతుడు షేక్ ఉస్మాన్ అలీ అనుమానాస్పద స్థితిలో మృతి



మిర్యాలగూడ అక్టోబర్ 3 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: బాపట్ల జిల్లాలోని చిన్న గంజాం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ అలీ (37 సం.లు) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ముస్లిం కుటుంబానికి చెందిన ఉస్మాన్ అలీ గత వారం రోజులుగా తుంగపాడు శివారు సంగెం డైరీ వద్ద కూలి పనులు చేస్తూ, మిగతా నలుగురు వ్యక్తులతో కలిసి అక్కడే తాత్కాలిక షెల్టర్లో నివసించేవాడు.

మృతుడు మద్యానికి బానిసగా మారి, గత 4 రోజులుగా గడపడం, తాగుడు అలవాట్లతో బాగా మద్యాన్ని సేవిస్తూ, భోజనం చేయకుండా ఉన్నట్లు సహచరులు తెలిపారు. నిన్న 02-10-2024 ఉదయం సుమారు 9 గంటలకు ఇంటికి వెళ్తున్నానని చెప్పి, డైరీ ప్రాంగణం నుండి వెళ్లిపోయాడు.ఈరోజు 03-10-2024 మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సామ్యా తండాకు చెందిన సురేశ్ అనే వ్యక్తి రహదారి పక్కన ఉన్న బీడు భూమిలో, మద్యం క్వార్టర్ బాటిల్, చెప్పులు పక్కన ఉన్న స్థితిలో ఉస్మాన్ అలీ మృతదేహాన్ని కనుగొన్నాడు. ఈ విషయాన్ని మిగతా కూలీలకు తెలియజేయగా, వారు అక్కడికి వెళ్లి పరిశీలించారు.సంఘటనపై గ్రామస్తుడు చుండి సురేశ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయబడింది. శవాన్ని పోస్ట్మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మిర్యాలగూడకు పంపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు ఉన్నారు %-% బాష (14 సం.లు) మరియు సల్మాన్ (12 సం.లు), భార్య మోహ్రీన్, వీరు గత 2 సంవత్సరాల క్రితం మృతుడిని వదిలి వెళ్లిపోయి వేరుగా నివసిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు పేర్కొన్నారు.- పి. లోకేష్,సబ్-ఇన్స్పెక్టర్, మిర్యాలగూడ రూరల్

## డిజిటల్ కార్డ్స్ కోసం సర్వే ప్రారంభించిన ఆర్డీవో శ్రీనివాసులు..



పాలకవీడు మండలం రావిపాడు గ్రామంలో.

పాలక వీడు అక్టోబర్ 3 (నిజం చెపుతాం న్యూస్):

పాలకీడు మండలం రావిపహాడ్ గ్రామంలో కుటుంబాల డిజిటల్ కార్డ్ కోసం సర్వే ప్రారంభించిన హుజుర్నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు. పాలక వీడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి. సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు బెల్లంకొండ విజయలక్ష్మి నర్సింహారావు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ మాజీ జడ్పీటీసీ మోతిలాల్ గడ్డం సైదులు దానయ్య, ప్రేమ్ కుమార్ రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బతుకమ్మ పండుగకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 3 నిజం చెపుతాం

తెలంగాణ బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉన్నదని సంస్కృతి సాంప్రదాయాలకు పండగ నిలయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారుబుధవారం తమిళనాడు రాష్ట్రంలో చెన్నై తెలంగాణ బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చెన్నై బతుకమ్మ సొసైటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు సమకూరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శేఖర్ బాబు డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, పానుగంటి నరసింహారెడ్డి, అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్ ,ముదిరాజ్ సంఘం నాయకులు బుంగపట్ల యాకయ్య, మందుల బాను కుమార్ ,చెన్నై తెలంగాణ బతుకమ్మ సంబరాల కమిటీ అధ్యక్షులు పరశురాములు, శ్రీనివాస్ ,గిరి ముదిరాజ్ ,ఎస్కే షఫీ, సిహెచ్ నరసింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. చెన్నైలో నివసిస్తున్న తెలంగాణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

## నాగుల పహాడ్ లో డిజిటల్ కార్డుల కొరకు ఇంటింటి సర్వే





పెన్ పహాడ్ అక్టోబర్ 3 నిజం చెపుతాం:

తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ కార్డు ప్రాజెక్టులో భాగంగా కుటుంబం, కుటుంబంలో ఉన్న సభ్యుల కొరకు డిజిటల్ కార్డు గుర్తింపు కొరకు కుటుంబ సభ్యుల నమోదు కార్యక్రమము సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు గురువారం పెన్ పహాడ్ మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో అధికారులు డిజిటల్ సర్వే ను ప్రారంభించినారు అధికారులు ప్రతి కుటుంబాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారు ఇట్టి డిజిటల్ సర్వే ప్రాథమిక సర్వేలో సఫలం అయితే రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ కార్డులు కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ తాసిల్దార్ లాలు నాయక్, సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,పెన్ పహాడ్ మండల అభివృద్ధి అధికారి జన్జనాల వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అఖిల్ ,దివ్యభారతి, సోమయ్య, సతీష్, నరేష్, దేవయ్య, సోమయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు



హుజూర్ నగర్ అక్టోబర్ 3నిజం చెపుతాం

(01) ద్విచక్ర వాహన%శీ% మరియు (01) త్రిచక్ర వాహనం (ఆటో) స్వాధీనం360 కిలోల బెల్లం మరియు 20 కిలోల పట్టిక స్వాధీనం

చింతలపాలెం మండలం కొత్తగూడెం తండా కి చెందిన గుగులోతు తులసిరాం అను వ్యక్తి తన త్రిచక్ర వాహనం ఏపీ ఈ ఆటో పై సుమారు 280 కిలోల బెల్లం మరియు 10 కిలోల పట్టిక తరలిస్తూ ఉండగా బెల్లం మరియు పట్టిక తో పాటు వాహనం ను దొండపాడు వద్ద సీజ్ చేయడమైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనదిచింతలపాలెం మండలం ఎల్లకుంట తండాకి చెందిన ధరావత్ చంటి అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై 80 కిలోల బెల్లం మరియు 10 కిలోల పట్టిక ను తరలిస్తూ ఉండగా బెల్లం మరియు పట్టికతో పాటు వాహనం ను దొండపాడు వద్ద సీజ్ చేయడ మైనది. నిందితుని పై కేసు నమోదు చెయడమైనదిఈ దాడుల్లో ఎస్సైదివ్యసిబ్బంది రుక్మ రెడ్డిధనుంజయ్ జయరాజ్ నవీన్ నాగమణి పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు



హుజూర్ నగర్ అక్టోబర్ 3 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల సివిల్ సప్లై శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ని బుధవారం నాడు హైదరాబాద్ కొండాపూర్ నివాసంలో కలిసి పరామర్శించిన హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టి నాయకులు.ఈ సందర్భంగా ఇటీవల స్వర్గస్తులయిన మంత్రి తండ్రి నలమాద పురుషోత్తమ్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ పురుషోత్తమ్ రెడ్డి మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేసారు ఈ సంతాప కార్యక్రమంలో పొత్తనబోయిన రామ్మూర్తి పాలకూరి లాలూ గౌడ్ దగ్గుపాటి బాబురావు షైక్ ముస్తఫా పిట్టల గురవయ్య ఓదరే రంజిత్ బుల్లెద్దు అరుణ్కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు..



హుజూర్ నగర్ అక్టోబర్ 3 నిజం చెపుతాం

స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు ఉదయం 9 గంటలకు వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే కలశ ప్రతిష్ట చేసి అమ్మవారిని రజిత కవచాలంకృత బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసినారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టాచార్యులు మాట్లాడుతూ నిర్మలమైన మనసుకు నిత్య సంతోషానికి చిహ్నాలు చిన్నారులని బాల్యం దైవత్వంతో సమానమని ప్రతిష్టాత్మకంగా నిరూపించటమే ఈరోజు అలంకరణలోని ఆంతర్యమని బాలాదేవిని దర్శించే భక్తులకు ఎటువంటి మనోవికారాలకు లోనుకాని ప్రశాంతచిత్తం కలుగుతుందని తెలిపినారు స్థానిక మహిళా భక్తులచే లలితా సహస్రనామ పారాయణం 5 సార్లు పట్టించారు శ్రీ అన్నమయ్య భజన మండలి బృందం వారు ఆలపించిన భక్తి గీతాలు భక్తుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుకొని తీర్థ ప్రసాదాలుస్వీకరించి తరించినారు

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ట మహోత్సవం



కోదాడ ఎర్రవరం, రూరల్ న్యూస్ అక్టోబర్ 03 ( నిజం చెపుతాం )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం పరిధిలోని ఎర్రవరం గ్రామంలో కాకతీయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మొదటి రోజు పూజా కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీటల మీద కూర్చున్న దంపతులు పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కృపారాణి, వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి అరుణ, వీరేపల్లి వెంకటయ్య సైదమ్మ, వీరేపల్లి నాగేంద్ర ప్రసాద్ ఝాన్సీ లు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాషా బోయిన భాస్కర్, నెట్టెం నాగేంద్ర, నలజాల రామారావు, మామిడి సైదులు,యానాల బాబురావు, యానాల సత్యం, వీరేపల్లి సత్యం, నలజాల గోవర్ధన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత



పెన్ పహాడ్ అక్టోబర్ 3 నిజం చెపుతాం:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం అయినాయి విజయదుర్గా ఆలయం ల లో ప్రత్యేక హొమాలు, అబిషేకాలు

దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా దుపహాడ్ లో దుర్గ భవాని దేవాలయంలో ఉత్సవ విగ్రహాలకు దేవాలయ నిర్మాణ కర్త మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు స్వాతి దంపతులు దుర్గ భవాని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు వేద పండితులచే ఘనంగా పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కీత సరోజినమ్మ, కొప్పోలు రంగమ్మ, మసనం పద్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, మల్లెపల్లి లింగమ్మ, పబ్బతి శంకరమ్మ, బొలిశెట్టి సత్యవతి ,పిన్నమనేని విజయ ,బిట్టు ధనమ్మ, కత్తి మహేష్, బిట్టు భరత్, ఆనందం రాజేష్, బిట్టు హరీష్ ,రేపల్లె గణేష్ ,శ్రీపాది నాగరాజు, బిట్టు నాగమల్లేశ్వరరావు, బిట్టు రాంబాబు, శ్రీపాది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎం.జె.యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంతూరి ఆంజనేయులు నియామకం



హైదరాబాద్ అక్టోబర్ 03 నిజం చెపుతాం:

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంతూరి ఆంజనేయులు (హైదరాబాద్) బాధ్యతలు అప్పగిస్తూ తీర్మానించినట్లు డిఎంజెయు రాష్ట్ర కమిటీ నేడు పత్రిక ప్రకటనలో స్పష్టం చేసింది. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కై అహర్నిశలు సేవలు అందించగలడనే విశ్వాసాన్ని వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేష్, రాష్ట్ర అధ్యక్షులుకే రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొడ్డు అశోక్ ప్రకటించారు. ఈపై సమావేశంలో ముఖ్య అతిథిగా డిఎంజెయు జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ హాజరై, దిశానిర్దేశం చేశారు.

## నాలుగో వార్డ్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే నీ నిర్వహించారు..



హుజూర్ నగర్ అక్టోబర్ 3 నిజం చెపుతాం

పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ పురపాలక సిబ్బందిని మరియు రెవెన్యూ సిబ్బందిని టీమ్స్ గా ఏర్పాటు చేసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఫైలెట్ సర్వేను స్థానిక 4వ వార్డు నందు ప్రారంభించి వారి యొక్క వివరములు సేకరించుట జరుగుతున్నది ఇట్టి కార్యక్రమములో 4వ వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర రావు ఆర్డీవో శ్రీనివాసులు తహశీల్దార్ నాగేందర్ కమీషనర్ శ్రీ షేక్ యాకూబ్ పాషా పురపాలక మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## దుర్గా వాహిని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి వేడుకలు



హుజూర్ నగర్ అక్టోబర్ 3 నిజం చెపుతాం

హుజూర్ నగర్ పట్టణంలో పాతబస్తీ యాదవ బజార్ నందు దుర్గ వాహిని కమిటీ ఆధ్వర్యంలో కనకదుర్గ దుర్గ అమ్మ వారి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవరాత్రి వేడుకలలో మొదటి రోజు అమ్మవారిని ఊరేగింపుగా పురవీధులు వెంబడి తీసుకువచ్చి కనకదుర్గ దుర్గ అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో దంపతులు పీటల మీద కూర్చోని పూజలు నిర్వహించారు . దుర్గా వాహిని కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుంచి దుర్గా అమ్మవారి నవరాత్రి వేడుకలను ఏర్పాటు చేస్తున్నామని మరియు మహిళా భక్తులు కనకదుర్గ దుర్గ అమ్మవారికి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పూజలు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా మాకు కనకదుర్గ అమ్మవారి నవరాత్రి వేడుకలు సహకరించిన దాతలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కళాశా స్థాపన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు



నిజం న్యూస్( అనపర్తి నియోజకవర్గం ) అక్టోబర్ 02

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం అనపర్తి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ వీరులమ్మ ఓం శక్తి సత్సంగం వారి ఆధ్వర్యంలో జరిగే శ్రీ శారద శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి ని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



నిజం న్యూస్ (అనపర్తి నియోజకవర్గం )అక్టోబర్ 2

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం దుప్పలపూడి లో శ్రీ పుంతలో ముసలమ్మా అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అమ్మవారి ని దర్శించుకున్నారు. అమ్మ వారి జాతర అతి వైభవం గా కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు అమ్మవారి కి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యాక్రమం లో %చీణూ% నాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు.

## 14వ రక్తదాన శిబిరం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి



నిజం న్యూస్ (అనపర్తి నియోజకవర్గం) అక్టోబర్ 2

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనపర్తి కన్వీనర్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి ( రాంబాబు) జన్మదిన వేడుకలు %ూచీ=% ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని 14వ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాంబాబు యువసేన చేస్తూనే సామాజిక సేవలు అభినందనీయం అన్నారు రాంబాబు యువసేన ప్రతి ఏటా నిర్వహించే రక్తదాన శిబిరాల నిర్వహణతో సరే పుచ్చుకోకుండా అవసరమైన వారికి రక్తదానం చేసే విధంగా అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ ను రూపొందించి తద్వారా నిరంతర రక్తదానం చేయడం పలువురికి ఆదర్శనీయమన్నారు. రాంబాబు యువసేన వ్యవస్థాపకులు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు ) జన్మదిన వేడుకలు 14 ఏళ్లగా నిర్వహిస్తూ వస్తున్నారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవాలు వివాహ మహోత్సవాలు అట్టహాసంగా చేయడం కాకుండా ఆయా సందర్భాల్లో రక్తదానం చేయడం ద్వారా పలువురికి ప్రాణదానం చేయడం ద్వారా మానసిక ఆనందం పొందవచ్చు అన్నారు. 14 శిబిరాలు ద్వారా సుమారు మూడు వేల యూనిట్ల రక్తాన్ని సమకూర్చడం జరిగిందన్నారు. అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ ద్వారా నమోదైన రెండు వేల మంది దాతలు అవసరాన్ని అనుసరించి నిరంతరము రక్తదానం చేస్తున్నారన్నారు ఈ యాప్ ద్వారా నాలుగు వేల యూనిట్లు పైగా రక్తదాతలు రక్తాన్ని ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. గురువారం జరిగిన రక్తదాన శిబిరంలో 44 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ శిబిరంలో రాజమండ్రి కి చెందిన సంజీవిని వాలంటీర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు రక్తాన్ని సేకరించారు. శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్యసూరి నారాయణరెడ్డిని శిబిర నిర్వహణకు సహకరించిన సంజీవిని వాలంటీర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి ప్రకాష్ ను రాంబాబు సత్కరించారు ఈ కార్యక్రమంలో వై చాప అనుపత్తి టౌన్ ప్రెసిడెంట్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు సత్తి వెంకట రామారెడ్డి అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు నల్లమిల్లి సర్పంచ్ వారాకుమారి బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి ) రంగాపురం సర్పంచ్ గండికోట వీరభద్రరావు మిలటరీ రెడ్డి కళ్యాణి రెడ్డి ఎంపీటీసీ కొండేటి భీమేష్ అధిక సంఖ్యలో రాంబాబు యువసేన సభ్యులు స్వచ్ఛంద రక్తదాతలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీశైలం కొత్త రైల్వే పనులను వెంటనే ప్రారంభించాలి: వీర శైవ జంగం హక్కుల సంఘం డిమాండ్



ఆదోని అక్టోబర్ 03 (నిజం చెబుతాం)

దేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలలో ప్రసిద్ధిగాంచినటువంటి రెండో జ్యోతిర్లింగమైన శ్రీశైల క్షేత్రం అలాగే అష్టాదశ పీఠాలలో ఒకటైన భ్రమరాంబాదేవి వెలసినటువంటి శ్రీశైలమహా పుణ్య క్షేత్రమునకు గతంలో మార్కాపురం నుండి శ్రీశైలం రైలు మార్గానికి 65 కిలోమీటర్ల మేర సర్వే చేసి గాలికొదిలిపెట్టారు ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదు గత కేంద్రం ప్రభుత్వంలో శ్రీశైలం క్షేత్రానికి కారిడార్ వ్యవస్థ కల్పించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కూడా రైలు మార్గం పనులు ఇప్పటికీ నెరవేరలేదు సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రులను మరియు మన కర్నూల్ ఎంపీ అయినటువంటి బస్తీపాటి నాగరాజును ప్రత్యేకంగా కోరుచున్నామని వీరశైవ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు కన్నె జగదీష్ గాజుల చంద్రశేఖర్ ఆనంద్ స్వామి తదితరులు డిమాండ్ చేశారు

## రాంబాబు యువసేన సేవలు అభినందనీయం





**రక్తదానాన్ని నిరంత ప్రక్రియగా సాగిస్తున్న రాంబాబు యువసేన**

**14వ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి**

**రక్తమిచ్చిన 44 మంది దాతలు**

కాకినాడ న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 3:అనపర్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనపర్తి మండల కన్వీనర్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి రాంబాబు జన్మదిన వేడుకలు సానిక ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 14వ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాంబాబు యువసేన చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయం అన్నారు. రాంబాబు యువసేన ప్రతి ఏటా నిర్వహించే రక్తదాన శిబిరాల నిర్వహణతో సరిపుచ్చకుండా అవసరమైన వారికి రక్తదానం చేసే విధంగా అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ ను రూపొందించి తద్వారా నిరంతరం రక్తదానం చేయడం పలువురికి ఆదర్శనీయమన్నారు. రాంబాబు యువసేన వ్యవస్థాపకులు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) జన్మదిన వేడుకల సందర్భంగా 14 ఏళ్లగా నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవాలు, వివాహ మహోత్సవాలు అట్టహాసంగా చేయడం కాకుండా ఆయా సందర్భాల్లో రక్తదానం చేయడం ద్వారా పలువురికి ప్రాణదానం చేయడం ద్వారా మానసిక ఆనందం పొందవచ్చన్నారు. 14 శిబిరాల ద్వారా సుమారు మూడు వేల పైచిలుకు యూనిట్ల రక్తాన్ని సమకూర్చడం జరిగిందన్నారు. అనపర్తి బ్లడ్ డోనర్స్ యాప్ ద్వారా నమోదైన రెండు వేల మంది దాతలు అవసరాన్ని అనుసరించి నిరంతరం రక్తదానం చేస్తున్నారన్నారు. ఈ యాప్ ద్వారా నాలుగు వేల యూనిట్లు పైగా దాతలకు రక్తాన్ని ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. గురువారం జరిగిన రక్తదాన శిబిరంలో 44 మంది రక్తదానం ఇచ్చారు. ఈ శిబిరంలో రాజమండ్రి కి చెందిన సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని, శిబిర నిర్వహణకు సహకరించిన సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి ప్రకాష్ ను రాంబాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా అనపర్తి టౌన్ ప్రెసిడెంట్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు సత్తి వెంకట రామారెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు నల్లమిల్లి సూరారెడ్డి, సర్పంచ్ వారా కుమారి, బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి(బుజ్జి), రంగాపురం సర్పంచ్ గండికోట వీరభద్ర రావు, మిలట్రీ రెడ్డి, కళ్యాణి రెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్ మరియు అధిక సంఖ్యలో రాంబాబు యువసేన సభ్యులు స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు.

## కరకుదురులో శరన్నవరాత్రులు ప్రారంభం



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 3: కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో గురువారం దసరా నవరాత్రులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మ వారిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేవి శరన్న నవరాత్రులు ప్రారంభం అవడం జరిగిందని, కరకుదురు గ్రామంలో పురాతన ఆలయం దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలు లోపు ఈ ఆలయం ప్రసిద్ధి చెందుతూ ఉందని, ఈ గ్రామంలో భవాని దీక్షలు కూడా పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని, ఇక్కడ భవాని పీఠం పెట్టి పూజలు దీక్షలు నిర్వహిస్తున్నారని, దుర్గాదేవి అమ్మ వారు ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ఇవ్వాలని కోరుకుంటున్నానని, గురువారం కరకుదురు గ్రామస్తులు, భవానీలు ఆహ్వానం మేరకు వచ్చి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర శ్రీను, కమిటీ మెంబర్లు సాన రాజు, అడబాల బుజ్జి, పెద్దిరెడ్డి సాయిబాబు, మద్దూరి ఆదినారాయణ, అడపా శ్రీనివాస్, అల్లం బుజ్జి, అడపా శ్రీను, అల్లం గంగాధర్, అడపా రాము, కర్రీ శ్రీను, బుద్దాల శివకృష్ణ, చోడిశెట్టి దుర్గారావు, గొల్లపల్లి శ్రీనివాస్, పులి కేశవ ప్రసాద్ , కంచు మూర్తి రాంబాబు, సాన వీరబాబు, అల్లం బాబులు, కంచుమూర్తి చిన్న రాంబాబు, పేపకాయల గోవిందు, అల్లం కాళీ కృష్ణ, మరియు గ్రామ ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు:రైతు సంఘం నేతలు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3: విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ రైతు సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న దీక్షలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (%ూ్రా=జూ%)తరపున, కాకినాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మడికి సత్యం తదితరులు గురువారం పాల్గొన్నారు.

## పెరిగిన సిమెంట్ ధరలు!



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3: పలు సిమెంట్ కంపెనీలు సిమెంట్ ధరల్ని పెంచాయి. 50 కేజీల సిమెంట్ బస్తాపై రూ.20-30 చొప్పున ధరను

పెంచుతున్నట్లు కంపెనీలు తెలిపాయి. తాజా ధరలు గురువారం రోజు నుంచే అమలులోకి రానున్నాయి. ధరలను సవరించిన కంపెనీల్లో రామ్, ఏసీసీ, దాల్మియా భారత్, ఇండియా సిమెంట్స్ ఉన్నాయి. దీని ప్రభావం ప్రధానంగా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలపై ఉండనుంది.

## ఫ్రీ ఫ్లెక్స్ సిటీ అమలుకు పటిష్ట చర్యలు



కలెక్టర్ హామీతో దూసర్లపూడి నిరసన దీక్ష విరమణ

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3: కాకినాడ నగరంలో ఫ్రీ ఫ్లెక్స్ సిటీ అమలు కోసం మూడు నెలల క్రిందట ఉత్తర్వులు అమలుజేశారు. ఉత్తర్వుల అమలులో నగర పాలక సంస్థ సిటీ ప్లానింగ్ విభాగం "నిమ్మకు నీరెత్తినట్టు"గా వ్యవహరించడంతో ప్రధాన రహదారుల్లో ఫ్లెక్సీ లు ఫ్లెక్స్ ఫ్రేం లు ఇష్టారాజ్యంగా వీధి విద్యుత్ స్తంభాలకు, క్రాస్ రోడ్స్ కార్నర్స్ లోనూ, బ్రిడ్జి ల మీద కొనసాగుతూనే వున్నాయి. ఈ తీరు సముచితం కాదని పౌర సంక్షేమ సంఘం ఎప్పటి కప్పుడు వాటి ఫోటోలు వీడియోలు వెలుగులోకి తెస్తూ కార్పోరేషన్ దృష్టి కి తీసుకు వెళుతున్నప్పటికీ "నత్త నడక చర్యలు" అవలంబిస్తున్న ధోరణికి విసుగు చెందిన సంఘం పబ్లిక్ డిమాండ్ గా అల్టిమేటం జారీచేసింది. ప్రభుత్వ జిల్లా యంత్రాంగం ప్రకటించిన ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వులు అమలు చేయాలి... లేదంటే రద్దు చేయాలని కాకుంటే కలెక్టరేట్ వద్ద నిలబడి నిరసన దీక్ష చేస్తామని పౌరసంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ప్రకటన చేశారు. గురువారం ఉదయం కలెక్టరేట్ వద్ద రమణ రాజు ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వుల కాపీని చేపట్టి నిలబడి నిరసన దీక్ష చేపట్టిన క్రమంలో కలెక్టరేట్ వర్గాల నుండి పిలుపు మేరకు కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ను ఆయన ఛాంబర్ లో కలిశారు. టు టౌన్ శిథిల బ్రిడ్జి మీద దేవాదాయ శాఖ కట్టించిన ఫ్లెక్స్ ఫ్రేమ్ లుమెయిన్ రోడ్, జగన్నా ధపురం, దేవాలయం వీధి, సినిమారోడ్, సంత చెరువు జంక్షన్, నూకా లమ్మ గుడి వీధి, భాను గుడి, ప్రధాన రహదారు ల్లోని క్రాస్ రోడ్స్ ప్రాంతాల్లో నిత్యం వెలుస్తున్న ఫ్లెక్స్ గురించి ప్రధానంగా చర్చించారు. వినతి పత్రంలో వివరాలు తెలి యజేసారు. తక్షణ చర్యలు తీసుకోవాలని కమీషనర్ కు వాట్సప్ ద్వారా పంపించి ఆదేశాలు జారీచేశారు. ఫ్రీ ఫ్లెక్స్ రోడ్స్ నిర్వహణలో జిల్లాయంత్రాంగం కట్టుబడివుందని నిర్వ హణలో నిర్లక్ష్యం వుంటే గ్రీవెన్స్ కు తెలియపర్చాలని సూచించారు. ఫ్రీ ఫ్లెక్స్ సిటీ అమలుకోసం రాజీ లేనిపోరాటం చేయడానికి పౌర సంక్షేమ సంఘం రాజకీయ పార్టీలకు రాజకీయాలకు వ్యక్తి గత వైషమ్యాలకు అతీతంగా ప్రతి రోజు కార్పోరేషన్ టపాల్స్ లోనూ ప్రతి వారం గ్రీవెన్స్ లో పిర్యాదు చేయడం జరుగుతుం దన్నారు. రోడ్లకు అడ్డంగా ట్రాఫిక్ కు ఇబ్బంది గా ఎక్కడ ఎవరు ఫ్లెక్స్ కట్టినా 99481 46999 నంబర్ కు ఫోటో తీసి వాట్సప్ చేస్తే పౌర సంఘం ఆధ్వర్యాన కలెక్టర్ గ్రీవెన్స్ కు దాఖలు చేస్తామని రమణరాజు పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పి ఎం జుగా కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి



పార్వతీపురం, అక్టోబరు 3(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నతి గ్రామ అభియాన్ (పీఎం జుగా ) పథకాన్ని వినియోగించుకొని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నతి గ్రామ అభియాన్ (పీఎం జుగా) కార్యక్రమం అమలుకు శాఖల వారీగా కావలసిన ప్రతిపాదనలపై కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లడుతూ పీఎం జుగా కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, ఎ.పి.ఒ. మురళీధర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి రవి, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎస్. మన్మథ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి జి. పగడాలమ్మ, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమాలపై దర్యాప్తు కు ఆదేశం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం అక్టోబరు 3(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమాలపై దర్యాప్తునకు ఆదేశించినట్లు ఎమ్మెల్యే విజయ చంద్ర తెలిపారు. గురువారం ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు విజయదశమి నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతరం మీడియా తో మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమాలపై తీవ్ర ఆరోపణ వచ్చాయన్నారు . పట్టణంలో చాలామంది వద్ద డబ్బులు తీసుకున్నట్లు నిబంధనలు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు వచ్చాయన్నారు. అధికారి వల్ల ఎవరెవరు ఇబ్బంది పడ్డారు వారంతా ముందుకొచ్చి తెలియజేస్తే తగు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే కోరారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారి వల్ల ఏ విధమైన నష్టం జరిగినా అన్యాయానికి గురైన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన దృష్టికి తీసుకురావాలని అటువంటి బాధితులకు తగు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## చెత్తభారం కార్పోరేషన్ ప్రగతికి మరింత ఆటంకం



ప్రభుత్వం వాడుకున్న నిధులు రూ.450కోట్లు విడుదల చేయాలి!!

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3: చెత్తపన్నులు రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వాటి నిర్వ హణ ఖర్చులను భరించకుండా కార్పోరేషన్ పై భారం వేయడం, స్థానిక ప్రభుత్వ ప్రగతికి మేలు చేయదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. కాకి నాడ నగర పాలక సంస్థకు నెలకు రూ. 52లక్షల భారం కాగా ఏడాదికి రూ.6కోట్లకు పైగా నష్టం వాటిల్లుతోందన్నారు. ఇప్పటికే స్థానిక కార్పో రేషన్ తీవ్ర ఆర్థిక మాంద్యంతో పౌర సౌకర్యాల కల్పన చేయలేని దుస్థితిలో వుండగా "మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందాన" కూటమి కానుకగా గత 6నెలల బకాయికి మూడున్నర కోట్లు కార్పోరేషన్ జనరల్ నిధుల నుండి జమ చేయించడం దివాళా కోరుతనంగా వుందన్నారు. నగరంలో రోడ్లు నిర్మించలేని ప్యాచ్ వర్కులు చేయించలేనిదీనావస్థలో వుండడం వలన రహదారులు పూర్తి స్థాయిలో ధ్వంసం అయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. స్థానిక కార్పోరేషన్ నుండి ప్రభుత్వ శాఖల పనులకు అడ్వాన్స్ గా వాడుకున్న రూ.200 కోట్ల రూపాయల నిధు లను రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిలిచిపోయిన స్మార్ట్ సిటీ రూ. 250 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడ ముంపు బాధితుల ఆహార వస్తువుల కోసం బట్వాడా చేసిన రూ.52 లక్షల రూపాయల నిధులను కేంద్ర వరద సహాయ నిధుల నుండి కార్పోరేషన్ ఖజానాకు రిటర్న్ చేయాలన్నారు. విలీనం జరిగిన 8 గ్రామాల తంతు పూర్తి చేయక పోవడం వలన ఆర్థిక సంఘం నిధులు ఏడాదికి రూ. 20కోట్లు వంతున గత ఏడేళ్ల నుండి రూ.140 కోట్లు లోటు ఏర్పడిందన్నారు.

## 300 కుటుంబాలకు బిజెపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి,నల్లమిల్లి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3: తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయంలో కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాలలో ఉంటున్న బంధుగనాన్ని, కొంతమూరు కి చెందిన న్యాయవాది, జర్నలిస్టు, సామాజిక సేవకురాలు, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ 'డాక్టర్ విజయ కుమారి చీలి' మరియు మాదిగ సామాజిక వర్గానికి చెందిన 300 కుటుంబాలను గురువారం రాజమండ్రి ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్మల దత్తులు సమక్షంలో బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మామిడాడ మణికంఠ దేవాలయంలో బాల త్రిపుర సుందరి అవతారంలో కనకదుర్గ అమ్మవారు..



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3:కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లల మామిడాడ – బిక్కవోలు రోడ్డులో గల శ్రీ మామిడాడ మణికంఠ స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న జగన్మాత కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రులలో భాగంగా, మొదటి రోజు బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానిక తుల్య భాగ్యనది నుండి ఊరేగింపుగా అమ్మవారి కలశం ఆలయానికి తీసుకువచ్చి శ్రీ చక్రం వద్ద ప్రతిష్టించారు. అనంతరం భక్తులచే అమ్మవారికి విశేష కుంకుమ పువ్వుల పూజలను, వేదమంత్రాలు నడుమ నిర్వహించారు. భక్తులు ఆలయంలో జై భవాని నామస్మరణలతో ఆలయం మారుమోగింది. భక్తులకు శ్రీ మామిడి మణికంఠ స్వామి అభివృద్ధి కమిటీ వారిచే తీర్థప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సత్తి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రి తొమ్మిది రోజులు అమ్మవారికి వివిధ అలంకరణలలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించి ముక్తిని పొందాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గురుస్వామి డి ఆర్ కె రెడ్డి, గుండా బత్తుల వీరబాబు, భవానీలు మునిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, సాయి రెడ్డి రాజు శ్రీ మామిడాడ మణికంఠ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వంచుల పంచాయితీలో గ్రామసభ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( అక్టోబర్ 3) అల్లూరి సీతరామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం, వంచుల పంచాయతీ గ్రామ సచివాలయం లో సెక్రటరీ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షుతన గ్రామసభ జరిగినది. ఈ గ్రామసభలో గత గ్రామసభలో తీర్మానం చేసిన విషయల గురించి చర్చించిన అనంతరం కొత్తగా సమస్యలను గుర్తించి తీర్మానలు చేయటం జరిగింది ఈ సమావేశమునకు కూటమి నాయకులు పొత్తురు కొండలరావు, ముర్ల భూపతి, జోరంగి సరస్వతి (ఎంపీటీసీ ), అరడా గాబ్రియేలు,అరడా కోటేశ్వర్ రావు, గుండ్ల రఘువంశీ, వనపల ఈశ్వర్రావు అలాగే సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు,వీఆర్పీలు, వీఆర్వో, వెలుగు సిబ్బంది మరియు పంచాయతీ పరిధిలో రైతులు హాజరుకావడం జరిగింది

## దొండపాడు లో ప్రజలకు దుస్తుల పంపిణీ

ఏలూరు అక్టోబర్ 3 (నిజం పత్రిక ప్రతినిధి) :గాంధీ జయంతి సందర్భంగా బుధవారం దొండపాడు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద 100 మంది పేదలకు చీరలు, ఫాంట్స్, టీ షర్ట్స్, పిల్లల బట్టలు దాతల సహకారంతో వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ ఆర్గనైజర్ పొనుగుపాటి వెంకటరమణ పంపిణీ చేశారు కార్యక్రమం లో సేవా సంస్థ సభ్యులు బి జి బి సత్యనారాయణ పాల్గొన్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఏ దారకొండ సెక్రెటరీ రాధకి ఘన సన్మానం



పంచాయతీలో ఆవిడ సేవలు మరువలేనివి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 3)

పాడేరు, అల్లూరి, సీతారామరాజు, జిల్లా జి కె వీధి, మండలం, అమ్మవారిధారకొండ, పంచాయితీ, సంబందించిన, పంచాయితీ సెక్రటరీ, రాదా మేడం వేరే చోట, బదిలీ అవ్వటం వలన, పంచాయితీ, ప్రజలకుతీరని దుఃఖము, ఎందుకంటే, మా మారుమూల పంచాయితీ పట్ల చాలా బాధ్యత కలిగి ఎంతో ఓపికతో ప్రజలతో మమేకమై ఈమె చేసిన సేవలకు మా పంచాయతీ ప్రజలు మరిచిపోలేనివని సెక్రటరీ రాధా ని ఏ దారకొండ పంచాయితీ ప్రజలు అందరూకలిసి, సన్మాన కార్యక్రమము ఏర్పాటు చేసి , గ్రామస్థులు అందరూకలిసి సన్మానం చేయడం జరిగినది , మరియు ఇలాంటి సేవలందించే సెక్రటరీ మాకు దొరకటం చాలకష్టం అని గ్రామస్థులు, గుంట, ఆనందరావు, పూజారి, బాలన్న, పూజారి చిట్టిబాబు అనుగురు, పెద్దబాయి, అన్నారు.

## ఏ, దారకొండ పంచాయతీలో గ్రామసభ



పంచాయతీలో నిధులు లేక అభివృద్ధి శూన్యం ఎంపీటీసీ అపురంగి బుజ్జిబాబు

ప్రభుత్వ అధికారులకు పంచాయతీ సమస్యలపై వినతిపత్రం

నిజం న్యూస్ పోవడం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 3 )పాడేరు, అల్లూరి సీతారామరాజు, జిల్లా, గూడెం, జి కె వీధి, మండలం ఎ, ధారకొండ, పంచాయితీ, గ్రామసభలో,ఎం , పి టీ , సి , అపురంగి, బుజ్జిబాబు, మాట్లాడుతూ,ఎ, ధారకొండ, పంచాయితీ, చాలా, చిన్న, పంచాయితీ, ఓటర్స్,700, లు చాలాతక్కువ, ఉండటం వలన, ఈపంచాయితీకి, తర్టిన్, పోర్టిన్, నిధులనేవి,చాలా తక్కువ, రావటం, వలన, వోల్ని, బిసిన్ పవ్ డర్ కి, మరియు, వీధి, బలుపులకు, మాత్రమే, సరిపోతుంది, మరి గ్రామాలేమి, అభివృద్ధి చేయగలం, అని గ్రామసభద్వారానా అధికారులకు లెటర్ పూర్వకంగా తెలియజేసాడు, మరియు, ఈపంచాయితీకి, ఏ అభివృద్ధి అవ్వాలన్న, రోడ్డు ముందుగా అవ్వాలి అన్నారు, రోడ్డు మొదలాయి, ఐదు, సంవత్సరాలు, అయినా అప్పటికి, ఇప్పటి దాక, పూర్తి అభివృద్ధి లేవు, కొంతవరకు, గ్రేవీలు పోసి, వదిలేసారు, గనుక, అధికారులు, స్పందించు మా పంచాయతీ తోడ్పడుతారని తెలియజేసారు.

## కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చట్రాపల్లి ఘటన బాధితుడకు పరామర్శించిన డాక్టర్ పి, లక్ష్మణరావు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 3) గూడెం కొత్త వీధి మండలం చెందిన చాట్రాపల్లి ఘటన బాధితుడు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ సర్జరీ అనంతరం న్యూరో సర్జరీ వార్డులో కోలుకుంటున్న చట్రపల్లి గ్రామస్తులు కొర్ర పండన్న... అలాగే . జి . మాడుగుల మండలం బీరం గ్రామస్థుడు .. బట్టి వెంకటేష్ లను పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన లి డాక్టర్ .పసుపులేటి లక్షణరావు

## సీలేరు ప్రధాన రహదారికి 46 కోట్లు ప్రతిపాదనలు



జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ (జీకే విధి ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు( అక్టోబర్ 3.) గూడెం కొత్త వీధి మండలంలో సీలేరు ప్రధాన రహదారి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు ఈ మేరకు 46 ప్రభుత్వ ప్రతిపాదనలు పంపించామని తెలిపారు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కూడా నిధులు మంజూరు చేయడానికి హామీ ఇచ్చారని కొద్ది రోజుల్లోనే నిధులు మంజూరయ్యే పరిస్థితి ఉందని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు

## తూ.గో. జిల్లా రంగంపేట మండలం లో గుట్టుగా ఇసుక అక్రమ రవాణా



కొరవడిన రెవెన్యూ,మైనింగ్ అధికారుల నిఘా...?

.కొందరి నేతల కనుసన్నల్లోనే బహిరంగంగా ఇసుక అక్రమ తరలింపు జరుగుతుందని విమర్శలు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 3:ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, కోటపాడు గ్రామ శివారులో బిఎస్సార్ కంపెనీ ప్లాంట్ దగ్గర్లో గుట్టుగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులకు స్థానిక నేతల ప్రొద్భలం ఉందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. సామర్లకోట కు చెందిన ఓ బడా కాంట్రాక్టర్ అధికారుల కళ్ళు కప్పి ఈ అక్రమ ఇసుక రవాణా వ్యవహారాన్ని నడిపిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం. ఎలాంటి పత్రాలు లేకుండా టిప్పర్లు లారీల్లో అక్రమంగా తరలింపు బహిరంగంగా జరుగుతున్నా, స్థానిక విఆర్ఓ కు, యంఆర్ఓ కు, మైనింగ్ అధికారులకు తెలియకుండానే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా అంటూ స్థానికుల్లో గుసగుసలు చెవులు కొరుక్కుంటున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా గవర్నమెంట్ వర్క్ కోసం గత ప్రభుత్వంలో సేకరించి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తెలియవచ్చింది. ఏడిపి రోడ్డు పనుల కోసం కేటాయించిన ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని బహిరంగ విమర్శలు వినవస్తున్నాయి. కాకినాడ జిల్లాలో పిఠాపురం, కత్తిపూడి తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని, గత ప్రభుత్వంలో బిల్లులు కాక రోడ్డు పనులు నిలిచిపోవడంతో వినియోగించకుండా ఉన్న గోదావరి ఇసుకను, సుమారు 800 ట్రిప్పులు వరకు ఉన్న ఇసుకగుట్టను ఖాళీ చేసేస్తున్న అనపర్తి యంఎల్ఏ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి దృష్టికి రాకుండా ఉందా అంటూ, ఇసుక అక్రమ రవాణా ను ఆపకుండా ఎందుకు చర్యలు చేపట్టకుండా "మీనమేసాలు" వేస్తున్నారని స్థానిక ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించు కున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఈ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని స్థానికులు రెవిన్యూ అధికారులకు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లికి రామకృష్ణా రెడ్డి కి మొర పెట్టుకొంటున్నారు. ఇసుక అక్రమ రావాణా ను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరుకొంటున్నారు.

## కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతిని దర్శించుకున్న వైసీపీ నేత అంబటి



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)%శీ%3– అక్టోబర్ గుంటూరు జిల్లా,పొన్నూరు శ్రీశ్రీశ్రీ హజరత్ క్వాజా షా ఆరిపుల్ల మహమ్మద్ మహమ్మదుల్ హుస్సేనీ సాహెబ్ ఆశీస్సులు పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ కలిసి ఆశీస్సులు అందుకున్నారు. గురువారం పొన్నూరు షాదీఖానాలో కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతిని అంబటి కలుసుకున్నారు. ఈ సందర్భంగా కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి శ్రీశ్రీ శ్రీ హజరత్ క్వాజా షా ఆరిపుల్ల మహమ్మద్ మహమ్మదుల్ హుస్సేనీ సాహెబ్ ను భక్తి భావనతో, గౌరవించుకుని ఆయన ఆశీస్సులను పొందారు. ప్రపంచంలోని మానవులకు శ్రీ స్వాముల వారి ఆశీస్సులు కురిపించాలని, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరు స్నృహద్భావంతో కలిసిమెలిసి శాంతియుతంగా జీవనం కొనసాగించాలని తాను శ్రీ సాహెబ్ వారి ద్వారా ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు అంబటి మురళి కృష్ణ తెలియజేశారు. అకారణంగా ఇతరులపై కీడు తలపెట్టే బలహీనత ఉన్న వారి బుద్ధి, స్వభావాన్ని శ్రీ సాహెబ్ వారి కరుణ, ప్రేమతో మార్చాలని అంబటి మురళీకృష్ణ వేడుకున్నారు. అనంతరం శ్రీ సాహెబ్ వారికి దుస్సాలువ, పూలమాలలతో సన్మానించారు. ముస్లింల సాంప్రదాయ రీతిలో ఆయనకు అంబటి మురళీకృష్ణ చౌకంతో శిరస్సుపై పగిడి ధరింప చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాజర్, టెంట్ హౌస్ మునీర్,మొల్ల కరీం,షేక్ సుభాని, షేక్ జానీ ,భక్తులు, శ్రీ సాహెబ్ వారి శిష్యగణం తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌లో 30ఎమ్ జీనోమిక్స్ సెంటర్ ప్రారంభం.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)%శీ%3– అక్టోబర్



గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైదరాబాద్‌లోని 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీ తన సెంటర్‌ను గురువారం ప్రారంభించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైస్ చాన్స్‌లర్ ముఖ్య అతిథిగా హాజరై డీఎస్టీ సపోర్టెడ్ విజ్ఞాన్స్ టీబీఐ, 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మినీ డీఎన్‌ఏ ల్యాబ్" సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళిలో ఎవరైనా ఒకే రోగంతో బాధపడుతున్న వివిధ రకాల వ్యక్తులకు ఒకే రకమైన వైద్యం సరిపోదని, వారి డీఎన్‌ఏల ఆధారంగా పర్సనలైజ్డ్ వైద్యం అవసరమన్నారు. అందుకునుగుణంగా 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీ పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో భాగంగా ఫార్మకోజెనిటిక్స్ అప్రోచ్ ద్వారా ఔషధానికి సంబంధించిన డోస్‌లను ముందుగానే గుర్తించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ ల్యాబ్‌లో నిర్వహించే పరీక్షల ద్వారా సడెన్ కార్డియక్ అరెస్ట్‌లకు గురయ్యే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించవచ్చునన్నారు. ఇలా గుర్తించినవారిలో కార్డియక్ అరెస్ట్‌కు గురి అవ్వకుండా 80 శాతం మంది ప్రజలను నివారించవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బెన్నెట్ బాస్కోదాస్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, 30ఎమ్ జీనోమిక్స్ డైరక్టర్లు పావని, ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తెలంగాణ కుటుంబ గుర్తింపు కార్డు ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 03 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి ఒక డిజిటల్ గుర్తింపు కార్డు జారీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభించిన నేపథ్యంలో పైలెట్ ప్రాజెక్టు గా ప్రతి జిల్లాలో ఒక మున్సిపల్ వార్డు, ఒక గ్రామ పంచాయతీకి సంబంధిన కుటుంబ వివరాల సేకరణ అక్టోబర్ 3 నుండి ప్రారంభం అయినది. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలోని వవపర్తి మండలం ఆంజనగిరి గ్రామము, మున్సిపాలిటీలో 10వ వార్డును పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడం జరిగింది. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి డిజిటల్ సర్వే బృంద సభ్యులకు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీకి రెండు బృందాలు, మున్సిపల్ వార్డుకు3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి బృందానికి టీం లీడర్ గా తహసిల్దార్, ఎంపీడీఓ స్థాయి అధికారిని నియమించారు. అక్టోబర్ 7 సాయంత్రం లోపు సర్వే పూర్తి చేసేందుకు గడువు విధించారు. కుటుంబంలో ఎక్కువ వయస్సు కలిగిన మహిళను కుటుంబ యజమానిగా గుర్తించాలని, ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి సర్వేలో నమోదు కావాలని ఆదేశించారు. కుటుంబ సర్వేలో ఆధారాలు అడగాల్సిన అవసరం లేదని, కుటుంబ సభ్యులు చెప్పిన రీతిగా వివరాలు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలక్టర్ సంచిత గంగ్వార్ బృంద సభ్యులకు పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డి.పి ఒ, తహాశీల్దార్లు రాజు, రమేష్ రెడ్డి, ఏ. ఒ కలక్టరేట్ భాను ప్రకాష్, బృంద సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా సమావేశానికి సంబంధిత అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 03(నిజం చెపుతాం) గురువారం రోడ్లు భావనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా త్రైమాసిక సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు కొంత మంది హాజరు కాకపోవడంతో వారికి షోకాజ్ నోటీస్ జారీ చేసి వచ్చే వారం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించాల్సిగా రోడ్లు భవనాలు శాఖ కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. రోడ్డు భద్రత పై గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు పై పూర్తి నివేదికలు సమావేశంలో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు. జాతీయ రహదారి పై గుర్తించిన ప్రమాదభరిత బ్లాక్ స్పాట్ లు, తీసుకున్న భద్రత చర్యలు, హెల్మెట్ ధరించని రైడర్లు, పరిమితికి మించి ప్రయాణం చేసే వాహన చొదకుల పై వేసిన జరిమానాలు తదితర పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని ఆదేశించారు. రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.ఎస్పీ కృష్ణ కిషోర్, ఆర్.టి. ఒ మానస, జాతీయ రహదారి విభాగ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## యూవత స్వయం ఉపాదితో ఎదగాలి

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.**
**- లక్ష్మీ దాబా ను ప్రారంభించిన ఎమ్మెల్యే.**



కల్వకుర్తి అమనగల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 3 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గంలోని అమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గేటు సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి దాబా ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు యూవత ఆసక్తి కనబర్చడం హర్షణీయమని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిగడ్డ తాండ యూవకులు విజయ్ రాథోడ్,రమేష్,సాయి కుమార్,తావుర్య,హర్యా,నరేష్,మల్లేష్,సిద్ధు,సీతారాం,జైరాం,రాజ్ కుమార్,రాజ, సోంల్ల,పవన్,శంకర్,రఘు, సికిందర్,తదితరులు పాల్గొన్నారు

## ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్**



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిసి: 2398 రాకేష్ హైదరాబాద్ కు గణేష్ బందోబస్తు వెళ్లి బందోబస్తు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయనందున మరియు సి సి ఏ రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం (బిజినెస్) చేస్తున్నందున పోలీసు కానిస్టేబుల్ రాకేష్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా పానగల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పిసి: 2234 రామకృష్ణ ఎక్కువ అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, అధికారుల నుండి ఎటువంటి అనుమతి లేకుండా, విధులకు హాజరుకానందున పోలీసు కానిస్టేబుల్ రామకృష్ణ ను శాఖపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అంతర్గత విచారణలో ఉద్యోగుల తప్పిదం ఉందని ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తూ( సస్పెండ్ చేస్తూ) జిల్లా ఎస్పీ గారు. గారు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు అధికారుల పనితీరును, సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని, పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందిస్తాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- వన్ స్టేట్ %-% వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.
- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ( ఎఫ్.డి.సి ) జారీ.
- ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది.
- ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు గడప కు చేరుకుంటుంది.
- అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టుగా ప్రతిపక్షాలు దీని పై ఎవైనా సూచనలు, సలహాలు ఉంటే ఇవ్వాలి.



కల్వకుర్తి అమనగల్ మండలం ప్రతినిధి సిద్దిక్ అక్టోబర్ 03 (నిజం చెపుతాం ):కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్ మండలం పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందించనున్న రేషన్ కార్డు, ఫ్యామిలీ డిజిటల్ కార్డు గురించి ప్రజలకు సౌకర్యాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ( ఎఫ్.డి.సి ) జారీ చేస్తున్నట్లు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చెప్పారు. వన్ స్టేట్ %-% వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను విటాయిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారిక లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాధాన్యతను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివరించారు. రేషన్ కార్డు,ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. అలా కాకుండా అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేస్తారు. ఇందు కోసం 3 నుంచి 5 వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టుగా ప్రతిపక్షాలు దీని పై ఎవైనా సూచనలు, సలహాలు ఉంటే ఇవ్వాలి అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు. కుటుంబంలో సభ్యులు పెరిగినందున ప్రజలంతా కుటుంబ డిజిటల్ కార్డు కోసం వివరాలను నమోదు చేయించుకోవాలి అని అధికారులకు ఆదేశించారు. ఇందులో అవసరమైన మార్పు చేర్పులు ఎప్పుడైనా చేసుకోవచ్చు. ఒక్క క్లిక్ తో కుటుంబ సమగ్ర సమాచారం ఉండాలన్న ఆలోచనతో ఈ విధానం తీసుకొచ్చాం. ఒకసారి కార్డు పొందిన తర్వాత రేషన్ తో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను ఎక్కడి నుంచైనా పొందడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కందుకూరు ఆర్డిఓ అనంతరెడ్డి, ఎమ్మార్వో లలిత,మున్సిపల్ కమిషనర్ వసంత,మండల పార్టీ అధ్యక్షులు జగన్,మున్సిపల్ అధ్యక్షులు మానయ్య,కృష్ణ నాయక్,ఎన్.ఎస్.యూ.ఐ .జిల్లా కార్యదర్శి ఫరీద్, శ్రీశైలం,శ్రీకాంత్,వెంకట్ రెడ్డి, పర్వతాలు,ఖాదర్ రహీం,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ శ్రీ శ్రీ బొప్పన చెరువు కట్ట మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రోత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3,( నిజం చెబుతాం) ఉప్పల్ బాగాయత్ లోని హెచ్ఎండిఏ లేఅవుట్లో గురువారం నుండి దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం అయినాయి . దుర్గామాత అమ్మవారు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు ధరించి భక్తులకు. మొదటి రోజు బాలాత్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు అనంతరంమహిళా భక్తులు, కుంకుమార్చన, లలిత పారాయణం చేయడం జరిగింది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయ లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవ సందర్భంగా షామీర్పేట కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు ఆలయ అర్చకులు చిర్ర సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీసుకున్నారు, అనంతరం ఆలయ కమిటీసభ్యులు కంచ మీది శివయ్య, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి, నిదనకవి సుధాకర్, సవుల్లా సురేష్, వెంపటి కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరము అన్నదాత ల కు షామీర్పేట కుటుంబ సభ్యులు శాలువాల తో సన్మానం చేశారు,

## మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కేటీఆర్ ను ఇష్టం వచ్చినట్లు తిడితే ఊరుకునేది లేదంటున్న దాసరి ఉష
- మంత్రి హెూదానే బ్రస్టు పట్టిస్తున్నా కొండా సురేఖ
- కాంగ్రెస్ పార్టీ వెంటనే బర్తరఫ్ చేసి కేటీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (నిజం చెపుతాం ):- పెద్దపల్లి పట్టణం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంత్రి కొండ సురేఖ కేటీఆర్ పైన చేసిన అనుచిత వాక్యాలకు నిరసన గా ఆందోళన చేపట్టారుపెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలుదాసరి ఉష మాట్లాడుతూ...నిన్న ఎంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటుంటే మంత్రి కొండ సురేఖ కేటీఆర్ నోటికి వచ్చినట్టు మాట్లాడడం జరిగింది. మన తెలంగాణ ఎట్లా ముందుకు అభివృద్ధి చెందాలే అనే విషయాలు మాట్లాడాలి కానీ ప్రతిపక్షం నాయకుల పైన బురుద జల్లడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ మంత్రి హెూదాని బ్రష్టు పట్టించే విధంగా కొండా సురేఖ వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ పై ఇంకో సారి తప్పుడు మాటలు చెప్పితే మేము ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేదల ఇళ్ల ను కూలుస్తున్న హైడ్ర కు వ్యతిరేకించిన బి అర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుంటే దాన్ని దారి మళ్లించేందుకే మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి డైవర్షన్ పాలిటిక్స్ ఎక్కువయ్యాయని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎ ఒక్కటి నెరవేర్చలేకపోయారు. మోసపూరిత వాగ్దానాల తో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీల పై కేసులు పెడుతున్నారు. బతుకమ్మ పండుగకు 2 చీరల చొప్పున అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చెయ్యడం లేదని అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్పుతూ జనాలను మోసం చేస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, తెలంగాణ జాగృతి నాయకుడు భూమేష్, బి ఆర్ ఎస్ నాయకులు భీరం రవి, గాజుల రమేష్, అజీమ్, పల్లె రాకేష్, మహేష్, సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవి శరన్నవరాత్రులోత్సవాలలో మొదటి రోజు పూజలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 ( నిజం చెబుదాం)గురువారం మేడ్చల్ నియోజకవర్గం ఔషపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రులు సందర్భంగా గ్రామంలో ప్రతిష్టాపించిన అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని అదేవిధంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో హాయిగా జీవించాలని ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగినది

## పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2( నిజం చెపు తాం ):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎలిగేడు మండలం, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన శ్రీహరినాథ్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా శ్రీహరినాథ్ గారికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది నుండి రూ.75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయల) %రూజ% చెక్కును గురువారం రోజున శివపల్లి గ్రామంలోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రిస్ స్టూడియో నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 2,( నిజం చెబుదాం ) మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రిస్ స్టూడియో నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, జంపాల్ రెడ్డి, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని అన్ని వైకుంఠ ధామాలలో మౌలిక సదుపాయాలు



**- కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 ( నిజం చెబుతాం )చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో గౌడ కులస్తుల స్మశాన వాటికలో నూతనంగా వేయిస్తున్న మంచినీటి బోర్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కులాల వారి స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాల కల్పన కొరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో వారి ప్రత్యేక చొరవతో నిధులు పెద్ద ఎత్తున సమకూర్చడం జరుగుతున్నది,అదేవిధంగా గౌడ కులస్తుల స్మశాన వాటిక స్థలంలో ప్రహరీ గోడ, గేటు, నూతన స్నానాల గదులు మొదలగు వసతులకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కోకొండ జగన్, గౌడ సంఘం సభ్యులు బజారు జగన్నాథ గౌడ్ బజార్ మురళి గౌడ్, బూత్కూరు నవీన్ గౌడ్, పండ్ల కిషన్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్, మొదలగు వారు పాల్గొన్నారు,

# ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి...



రామగుండం అక్టోబర్ 3( నిజం చెపుతాం) మహిళల భద్రత మరియు రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా:పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు,బాలికల, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తునట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజీ )తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో,స్కూల్స్,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు.టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్,క్యూఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు.మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్,షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి,వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. సెప్టెంబర్ నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కి మొత్తం 08 పిర్యాదులు రావడం జరిగింది.అందులో 05 పిర్యాదులు పెద్దపల్లి మరియు మంచిర్యాల షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది.02 పిటిషన్ లు పెద్దపల్లి, మంచిర్యాల,షీ టీం వారికి వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది.01పిటిషన్ విమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాదునుండి రావడం జరగింది.02 పిర్యాదులు తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 02 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది.04 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 46 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -24, మంచిర్యాల జోన్ పరిదిలో -22 అదేవిధంగా185 హార్ట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -98,మంచిర్యాల జోన్ పరిదిలో -87మరియు డే కాయ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

# కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

రామగుండం అక్టోబర్ 3 (నిజం చెపుతాం) అధికారులు,సిబ్బందిలోని ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్ నైపుణ్యం,సామర్థ్యం మెరుగుపడతాయి: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది.దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు,కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల్ జోన్,కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి,ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో.. కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు మరియు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్,క్రైమ్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,వ్రాత పరీక్ష,మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్,ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్,పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్,అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్,గ్రౌండ్ సర్చ్,రూమ్ సెర్చ్,యాక్సిస్ కంట్రోల్,3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్,సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్,పోలీస్ వీడియోగ్రఫీ





కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది.ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 14 నుండి18, వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్,ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం,కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి తెలుసుకొనేందుకు డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు.ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం,ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఐపిఎస్,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి రమేష్,సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి,ములుగు ఎసిపి రాములు,ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్,సుందర్ లు,ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి,సంపత్ మల్లేశం,శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి,ములుగు జిల్లా ల పోలీసు అధికారులు,సిబ్బంది, బీడి టీం,డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను నమ్మవద్దు...

**- డాక్టర్ బైరి నరేష్ పిలుపు.**
**- జాతీయ అధ్యక్షుడు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్03, (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం ఎదుట డాక్టర్ బైరి నరేష్ గురువారం ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ, ప్రజలు మాంత్రికుల మాటలు నమ్మకూడదని అలాగే తోటి ప్రజలపై అనుమానం పెంచుకొని దాడులు చేయకూడదు అని అన్నారు. మంత్రాలు తంత్రాలు వట్టి బూటకాలు అని అన్నారు. ఏ అనారోగ్యం వచ్చినా హాస్పిటల్ కి వెళ్ళాలి తప్ప మాంత్రికులని భూత వైద్యులని ఆశ్రయించకూడదు అన్నారు. ప్రజలలో ఉన్న భయాలని, అపోహలని, నమ్మకాలని ఆసరాగా చేసుకొని గ్రామీణ ప్రాంతాల్లో మంత్రాలు బాణామతి చేతబడి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు అన్నారు.మూఢనమ్మకాలవలన ప్రజలు ఆర్థికంగా మానసికంగా దోపిడీకి గురి అవుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సాధించాలని కోరారు. జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రజలలో చైతన్యం కలిగించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా, చిన్న ముప్పారం గ్రామంలో చనిపోయిన మల్లం యాకయ్య కుటుంబానికి పది లక్షల





రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గతంలో గూడూరు మండల కేంద్రంలో నడి రోడ్డుపై మంత్రాల పేరుతో జంట హత్యలు జరిగాయని గుర్తు చేశారు. గతంలో కోటి రెడ్డి జిల్లా పోలీసు అధికారిగా ఉన్న సమయంలో బైరి నరేష్ ఆధ్వర్యంలో గూడూరు ప్రాంతంలో ప్రజా చైతన్య కార్యక్రమాలునిర్వహించామనిమానుకోట బాలికల హాస్టల్లో దయ్యం పేరుతో పుకార్లు లేపినప్పుడు హాస్టల్ ఖాళీ చేస్తే వచ్చి మహబూబాబాద్ స్మశానంలో స్మశాన నిద్ర కార్యక్రమం చేసినట్టుగా గుర్తు చేశారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మైబాద్ జిల్లా మొత్తం పర్యటించినట్లుగా గుర్తు చేశారు. నెక్కొండ చిన్న మంగళి తండాలో ఇల్లాలు కాలిపోయినప్పుడు వచ్చి ప్రజలను చైతన్య పరచడం జరిగిందని, పబ్లిక్ లైబ్రరీలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకి చక్కటి సైకాలజీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఓ.యు నాయకుడిగా అనేక ప్రసంగాలు ఇచ్చిన బైరి నరేష్ మహబూబాబాద్ ప్రజలు మూఢనమ్మకాలలో చిక్కుకుపోవడం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు.మూఢనమ్మకాలని మతాలతో భక్తితో ముడి పెట్టకూడదని, అన్ని మతాలవారు, అన్ని కులాల వారు మూఢనమ్మకాలని విడిచి పెట్టాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులకు యువతకు గ్రామీణులకు మూఢనమ్మకాలపై కళాజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకురాలు జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్, యూత్ రాష్ట్ర కన్వీనర్ అచ్యుత్ రాజ్, ఎం.ఎన్.ఎస్ జిల్లా అధ్యక్షులు మేదరి సారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకారపు ఉపేంద్ర దేవి, యూత్ సెక్రటరీ ఫో

# నర్సింహుల పేట గ్రామంలో బతుకమ్మ విగ్రహ ఆవిష్కరన

**- నునావత్ భూపాల్ నాయక్. కిసాన్ పరివార అధినేత**
**- నర్సింహుళ పేట ఆడపడుచులకి ఏ కష్టం వచ్చినా అన్నగా అండగా ఉంటా.**
**- ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలి.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03,( నిజం న్యూస్). డోర్నకల్ నియోజకవర్గం లోనినర్సింహుల పేట మండలం, నర్సింహుల పేట గ్రామంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ పరివార్ అధినేత నునావత్ భూపాల్ నాయక్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులందరూ ఎంతో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ. తీరొక్క పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నం, అస్తిత్వానికి ప్రతిరూపం మన బతుకమ్మ అనిపేర్కొన్నారు.ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆడబిడ్డలు, పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని తెలిపారు.నర్సింహుల పేట ప్రజలకు ఏ కష్టం వచ్చినా అన్నగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, అభిమానులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

రామగుండం అక్టోబర్ 3 ( నిజం చెపుతా%శీ%) రామగుండము కమీషనరేట్ పరిధిలో మొత్తం దుర్గామాత విగ్రహాలు (566) ఏర్పాటు చేయడం జరిగింది.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలి.దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రస్,సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి.ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. దుర్గామాత మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలి.మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించాలి. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల వద్ద విధిగా ఒకటి లేదా రెండు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.అగ్ని ప్రమాదం జరగకుండా అగ్నుని జగ్గరత్కుహాలు తీసుకోవాలి ఇబ్బంది కలుగకుండా భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. దుర్గామాత మండపాలు యొక్క విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను.నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకువేల్తారు అనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి.పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరు.దుర్గామాత మండపము వద్ద బ్యారికేటీంగ్ కట్టాలి. రెచ్చగొట్టే పోస్టర్లు,బ్యానర్లు, కరపత్రాలను పంచకూడదు, అంటించకూడదు.సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను,పుకార్లు నమ్మరాదు.దుర్గ మాత విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో షీ టీం సిబ్బంది మాఫ్టీ లో గమనిస్తూ ఉంటారు. గ్లూకోస్ పెట్రో కార్స్ మరియు నైట్ పెట్రోలింగ్ అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలను అధికారులు సందర్శిస్తుంటారు.ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా,భద్రత ఏర్పాటు చేయడం జరిగినది నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు





పాటిస్తూ... ప్రశాంతంగా దుర్గామాత పండుగ మరియు నిమజ్జనం జరుపుకోవాలని సీపీ సూచించారు.

# నిజంచెపుతాం పత్రిక స్పందించిన జిల్లా వైద్యాధికారులు

**- బలపాల ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎంహెచ్వో.**
**- "నిజం చెపుతాం"దినపత్రిక కథనానికి స్పందన.**
**- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు.**

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,3:మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని బలపాల గ్రామంలోని నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్వో) డా. గుండాల మురళీదర్ గురువారం పరిశీలించారు.ఈనెల 1న "నిజంచెపుతాం"దినపత్రికలో "బలపాలలో ప్రారంబానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం" కథనానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డిఎంహెచ్వో డా. మురళీదర్ స్పందించి గురువారం బలపాల ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు.అస్పత్రిలో వైద్య పరికరాలపై నివేదిక ఇవ్వాలనిత్వరలో ప్రారంభిస్తామని



చెప్పారు.తొలుత జిల్లా కలెక్టర్ పరిశీలించిన క్రమంలో త్వరగా ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసిన ఎందుకు నిర్లక్ష్యం చేశారని మండల వైద్య అధికారిని మందలించారు. ఇప్పటికైనా రెండు, మూడు



బలపాలలో ప్రారంబానికి నోచుకోని పల్లె దావఖానా..!

నిజం Need Reporters Contact Us:+919848581888-https://www.nijamnews.in/clip/100296-Nijam Cheputham Daily Newspaper 02-10-2024 - TELANGANA & AP Edition

రోజుల్లో అండ్వార్ చేసుకోని పరికరాల వివరాల నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు ఉన్నారు.

# బీసీ కమిషన్ చైర్మన్ గోపిషెట్టి నిరంజన్ నీ కలిసిన ఆర్టీఐ కమిటీ



చెన్నారావుపేట్ రిపోర్టర్ అక్టోబర్ 3(నిజం చెపుతాము ) బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు గురువారం కలిసారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీసీ కమిషన్ చైర్మన్ నీ కోరారు. అక్టోబర్ నెల చివరలో నిర్వహించే ఆర్టిఐ ఆవిర్భావ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఆర్టిఐ అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, దీనికి మీ సహాయ సహకారాలు కావాలని విన్నవించారు. దీనికి ఆయన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెట్టడం ప్రజలకు ఆర్టీఐ గురించి వివరించే కార్యక్రమం పెట్టడం చాలా బాగుంటుందని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో... అవగాహన సదస్సు

రామగుండం అక్టోబర్ 3 (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా:గోదావరిఖని పట్టణంలోని, గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం,అవగాహన సదస్సు అన్ నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా..షీ టీం ఇన్చార్జి ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ...మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై,ఆంటీ డ్రగ్స్ పై,అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 సెల్ నంబర్ కు,ఫోన్ చేసి సమస్య తెలపాలని



కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా





ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహలత,సురేష్ మరియు కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అమలు చేయాలి...

**- సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 03,(నిజం న్యూస్) మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామ సిపిఎం శాఖ మహాసభలో బొడ్డుపల్లి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో రామ్మూర్తి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట మేరకు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ వెంపటి యాకయ్య ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు పోరాటాలే మార్గమని కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చీలికలు తీసుకువచ్చి విధ్వంసం రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తుందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజల ప్రజాస్వామ్య హక్కులు కాలరాసి .నియంతృత్వ పాలన తీసుకురావడానికి బిజెపి నాయకత్వంలో మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు కొనసాగించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో. నూకల వెంకన్న. గొల్ల తిరుపతయ్య .వెంపటి యాకయ్య, నూకల లింగన్న .శ్రీను, మధు, నక్కరాజు, దూదిమెట్ల వేణు, పందిరి శ్రీను, ఏపూరి భరత్, పశువుల సతీష్, మనోజ్, పండు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో.. ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రధానం



రామగుండం అక్టోబర్ 3, (నిజం చెపుతాం) స్థానిక పవర్ హౌస్ కాలనీలో మరియు మేడిపల్లి గ్రామంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో.. బుదవారం రాత్రి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు,ఉత్తమ గాయని,ఉత్తమ సాంప్రదాయ అలంకరణ విభాగాలలో బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాలకు ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్,ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగని,మహిళలందరి పండుగ బతుకమ్మ అని, అందరూ సంతోషంగా ఆడుకోవాలని, మహిళలు ఉత్సాహభరితంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో బహుమతులను అందజేస్తున్నామని అన్నారు.తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ,న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పవర్ హౌజ్ కాలనీలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి పెసరి భారతి,ద్వితీయ బహుమతి రాసూరి లక్ష్మీ,ఉత్తమ గాయనీ కందుకూరి లక్ష్మమ్మ, ఉత్తమ సంప్రదాయ అలంకరణ సీనియర్ విభాగంలో గాదం రాద, జూనియర్ విభాగంలో ఆర్.ఆద్విక లు బహుమతులు గెలుచుకున్నారు.మేడిపల్లి గ్రామంలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి గొల్లపల్లి లక్ష్మి, ద్వితీయ బహుమతి మామిడాల లత, తృతీయ బహుమతి దోనూరి జానకి లు గెలువగా,ఉత్తమ గాయనీ మడ్డి కవిత, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ సిరి మహాలక్ష్మీ లు బహుమతులను గెలుపొందారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాల్లు దక్కుమల్ల సరిత,లక్ష్మి,మేడగోని స్వప్న గౌడ్,మడ్డి అంబిక, రమణ,పిట్టల చంద్రకళ,గొల్లపల్లి విజయ,ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు,మొలుగూరి మహేష్,కుమ్మరి నాగార్జున,పొడిషెట్టి మణిదీప్ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జిగా జన్ను రవి ఎన్నిక



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 3( నిజం న్యూస్ ) నర్సంపేట మండలంలోని పాతమాగ్దుపురం గ్రామానికి చెందిన దళిత ,తెలంగాణ ఉద్యమ నాయకుడు జన్ను రవిని తెలంగాణ అంబేద్కర్ సంఘం నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జిగా ఎన్నికైనారు. శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ రవి కి ఎన్నిక నియామక పత్రాన్ని అందజేశారు. నర్సంపేట డివిజన్ తో పాటు వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర , జిల్లా నాయకులకు రవి కృతజ్ఞతలు తెలియజేశారు. బడుగు బల హీన వెనుకబడిన తరగతుల ప్రజల కొరకు వారి హక్కుల ఆత్మగౌరాల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను సాధించేందుకు ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు అశోక్ శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా ఈర్ల రాజు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 3(నిజం న్యూస్ ) వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామానికి చెందిన ఈర్ల రాజు ను బీసీ యువజన సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ నన్ను గుర్తించి యువజన సంఘం జిల్లా కార్యదర్శి గా నియమించిన ద్యాగల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీల సుధాకర్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, కోల అజయ్, రాజేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా...

బయ్యారం:అక్టోబర్.03.(నిజం చెపుతాం) పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 08-10-2024 మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని ఏ.బి పంక్షన్ హాల్ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ పి సుధీర్ రాంనాథ్ కేకెన్ తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాజాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు.ఏ బి పంక్షన్ హాల్ మహబూబాబాద్ లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు అదనపు ఎస్పీ చెన్నయ్య గురువారం ఎస్పీ కార్యాలయంలో మెగా జాబ్ మేళాకు సంబంధించి పోస్టర్లను విడుదల చేసి, మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగ యువత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.చాలా కంపెనీలకు పైగా పాల్గొంటాయని, కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, పార్మసీ విద్యార్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాజరయ్యే అభ్యర్థులు




పోస్టర్‌లోని స్కానర్‌ను స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ వస్తుందని,



అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. బయోడేటా ఫామ్‌తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

# బయ్యారం జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

బయ్యారం:అక్టోబర్. 03.(నిజం చెపుతాం )తెలంగాణ సంస్కృతి కి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని తెలంగాణ రాష్ట్రం అంటేనే బతుకమ్మ పండుగ వేడుకలని, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాళ్లు స్నేహ సరితా ఆధ్వర్యంలో పిల్లలచేత బతుకమ్మ పండుగ నేపద్యంను వివరించి,పూలతో బతుకమ్మ లను అలంకరించారు.అనంతరం కళాశాల ఆవరణంలో బతుకమ్మ ఆట పాటలతో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ కే.సంతోష్ అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన ఉద్యమ నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 3, (నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణంలో రాజన్నసిరిసిల్ల జిల్లా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించిన పలువురు ఉద్యమ నాయకులు, పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించిన నేతలు, జిల్లా ఏర్పాటు కోసం అనాడు తాము చేసిన ఉద్యమ గుర్తులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్న జిల్లా ఉద్యమ నాయకులు.





# ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి

**- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ అధికారికి వినతిపత్రం అందజేత**

సిరిసిల్ల, అక్టోబర్ 03(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ అధికారికి విద్యార్థి ,ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజున వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి ఎస్సీ స్టడీ సర్కిల్ రావడానికి గతంలో విద్యార్థి ,ప్రజా ,దళిత సంఘాల ఆద్వర్యంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా ఈ స్టడీ సర్కిల్ ఏర్పడిందని ఈఏర్పాటు తర్వాత ఇందులో ఉన్నటువంటి డైరెక్టర్ అలాగే మిగతా పోస్టులను పారదర్శక పాటించక ఎస్సీ సమాజిక వర్గానికి కాకుండా ఇతర వర్గాలకు కేటాయిస్తున్నారని ఈ నియామకాలను విద్యార్థి, ప్రజా ,దళిత సంఘాలుగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎందుకంటే దళిత బడుగు బలహీన



వర్గాల విద్యార్థులను ఉద్యోగాలు సాధించే దిశగా వారిని మోటివేషన్ చేయడానికి, ప్రభుత్వం నుంచి వచ్చే ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడానికి వారికి అర్థమయ్యేలా వాళ్లతో కలిసి పోయి వివరించేందుకు ఆ యొక్క సామాజిక వర్గానికి చెందిన డైరెక్టర్ అయితేనే వారితో కలిసిపోయి పూర్తి స్థాయిలో స్టడీ సర్కిల్ యొక్క ఉద్దేశాలను దాని వినియోగం గురించి చెప్పగలుగుతాడని , అదే ఇతర వర్గాలకు కేటాయిస్తే యొక్క ప్రయత్నం విఫలమవుతుందని దళితుల పిల్లల పరిస్థితులను అర్థం చేసుకోలేక పోతారని అన్నారు. ఎస్సీ సామాజిక ,ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల పైన పూర్తి స్థాయిలో అవగాహన ఆ వర్గానికి చెందిన వారికి ఉంటది కాబట్టి ,డైరెక్టర్ గా ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మిగతా పోస్టులను కూడా పారదర్శకత పాటించి సరైన అర్హులను గుర్తించి నియమాకాలను చేపట్టాలని నియామకాల్లో అవకతవకలు లేకుండా చూడాలని అన్నారు.ఇలా కాకుండా డైరెక్టర్ పోస్టులు ఇతర వర్గాలకు ఇస్తే రేపటి రోజున అన్ని విద్యార్థి ప్రజా సంఘాల దళిత సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి నిరుద్యోగులును అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి మల్లారం ప్రశాంత్, అంబేద్కర్ సంఘం నాయకులు మాసం సుమన్ మరియు మధు,అజయ్ విక్రం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు


# డీఎస్సీ -2024 లో జిల్లాస్థాయి మొదటి ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపిన టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ





సిరిసిల్ల, అక్టోబర్ 03(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎస్సీ 2024 ఫలితాలలో భౌతిక శాస్త్రం లో మొదటి ర్యాంకు సాధించిన నామ్ శ్రీలతను, సాంఘిక శాస్త్రంలో మొదటి ర్యాంకు సాధించిన రాజారం జీవన్ సాయిని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ , టిఆర్టిఎఫ్ నాయకులు భరత్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్, కనకయ్య, నామ్ శ్రీలతకు చదువు చెప్పిన గురువు ఆనందము గార్లు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. డీఎస్సీ 2024 ఫలితాలలో భౌతిక శాస్త్రంవిభాగములో సిరిసిల్లలోని నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన నామ్ శ్రీలత మొదటి ర్యాంకు సాధించింది. అదేవిధంగా వేములవాడ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన రాజారపు జీవన్ సాయి సాంఘిక శాస్త్రం విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా లో మొదటి ర్యాంకు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా నామ్ శ్రీలత తన విజయానికి కారణం తన తల్లిదండ్రులు, తనకు విద్యను బోధించిన ఉపాధ్యాయులేనని అన్నారు. రాజారపు జీవన్ సాయి మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల తోడ్పాటు, చదువు చెప్పిన గురువుల సహకారంతో మొదటి ర్యాంకు సాధించానని చెప్పారు.

# మొదటి రోజున శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు



వేములవాడ,అక్టోబర్ 3,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యావాచనం, అంకురార్పణ, కలశ స్థాపన, కలశ ప్రతిష్ట, గాయత్రి హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శ్రీస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలితా సహస్రనామ సహిత చతుష్షష్టి పూజలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పది రోజులపాటు అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్ర గంట, కుష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి, శ్రీ రాజరాజేశ్వరి సిద్దిదా అవతార అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. దేవీ నవరాత్రి ఉత్సవాల ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జిత సేవలైన కళ్యాణం, కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్న పూజలను అధికారులు రద్దు చేశారు.

# మంత్రి కొండ సురేఖ హీరోయిన్ సమంత పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదు

**-మక్కపల్లి పూజ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్**




సిరిసిల్ల, అక్టోబర్ 03(నిజం చెపుతాం)రాష్ట్ర మహిళా మంత్రి కొండా సురేఖ సినీ నటి సమంత పై చేసిన వాక్యాలు సరికాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ అన్నారు.బుధవారం రోజున సిరిసిల్లలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పూజ మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన పదవిలో మహిళా మంత్రిగా ఉండి ఇంకో మహిళ పైన అసభ్యకరమైన వాక్యలు చేయటం సరికాదన్నారు.తన రాజకీయ లబ్ధి కోసం వారి యొక్క వ్యక్తిగత విషయాలను లాగడం సరికాదని, తెలియజేశారు.మహిళ మంత్రి పదవిలో ఉండి అమ్మాయిల రక్షణ కోసం ఆలోచించకుండా వారిని ఇష్టం వచ్చినట్టు మాటలు అనడం సరికాదని ఆమె మండిపడ్డారు.రాజకీయ లబ్ధి కోసం ఏ మాటలు పడితే ఆ మాటలు అంటారా అని ప్రశ్నించారు. సమంత రాజ్యాంగ బద్దంగా తన భర్త నుండి విడాకులు తీసుకున్నారని,ఇప్పుడు దానిని రాజకీయం కోసం వాడుకోవడం ఏంటని మండిపడ్డారు.రాష్ట్రంలో విద్యార్థులు ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆడపిల్లలపై రోజూ అత్యాచారాలు పెరుగుతున్నాయి వాటి గురించి మాట్లాడకుండా హీరోయిన్ల వ్యక్తిగత అంశాలను తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూడొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వాసవి, మనిషా, ప్రగతి, అశ్విని తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**- శ్రీనివాస్ రెడ్డి, సెస్ మేనేజింగ్ డైరెక్టర్,సిరిసిల్ల**




వేములవాడ,అక్టోబర్ 3,(నిజం చెపుతాం)తేదీ 09-10-2024(బుధవారం) రోజున సమయం ఉదయం 10.30 గ " నుండి మధ్యాహ్నం 01.00 గ" వరకు స్థానిక చందుర్తి రైతు వేదిక లో వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో వున్న చందుర్తి, కోనరావుపేట , వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ , బోయిన్‌పల్లి ,మరియు రుద్రాంగి మండలం లకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ సెస్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను యేర్పాటు చేస్తున్నట్లు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఇట్టి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కు పైన తెలిపిన మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరు అయ్యి వారి వారి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఘం నిరవధికంగా కళాశాలలు బంద్ చేయాలి

**- ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్య పూర్తిగా నిర్లక్ష్యం**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (నిజం చెపు తాం) :గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం మరియు ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్యా పూర్తిగా నిర్లక్ష్యం కు గురికావడంతో ఫీజు బకాయిల గురించి ఎన్నిసార్లు మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగిన ముఖ్యమంత్రిని ఎన్నిసార్లు కలుద్దామని ప్రయత్నించిన కనీస సమయం ఇవ్వకపోవడం మంత్రులు అధికారులు ముఖ్యమంత్రి విద్యా సంస్థల సమస్యలను కనీసం వినే ప్రయత్నం కూడా చేయకపోవడం చాలా దురదృష్టకరం అని డిగ్రీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు దసరా లోపు ఫీజు బకాయిలు చెల్లించకుంటే లేదా ఫీజు బకాయిలపై ముఖ్యమంత్రి నుండి స్పష్టమైన హామీ వచ్చేవరకు శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు దసరా సెలవులు పూర్తయిన తర్వాత కళాశాలలు తెరవకూడదని నిర్ణయించారు. ఇట్టి విషయాన్ని యూనివర్సిటీ అధికారులకు కూడా తెలుపుతామని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్ మరియు కార్యవర్గ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.

## చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3( నిజం చెబుతాం)చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం చర్లపల్లి డివిజన్ లోని సిరి గార్డెన్ లో కాప్రా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి తెగిఐసీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఇండస్ట్రియల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,పావని రెడ్డి, పి ఐ ఎఫ్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, గోపాల్ రావు ఐ ఏ, ఐ ఏ కమిషనర్ ప్రభాకర్ , స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నూతన అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు మచ్చ అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, దామోదర్ చారి కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ - దసరా ఉత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 ( నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు రెండవ రోజున శ్రీ మానస కూచిపూడి డాన్స్ స్కూల్ కుమారి ప్రణవి తుమ్మాటి శిష్య బృందం ఎంతగానో అలరించింది. అంబ పరాకు, మూషిక వాహన, ముద్దుగారే యశోద, వినాయక కౌతం ,గణేశా పంచరత్న, మరకతమణిమయ, మీనాక్షి పంచరత్న, గరుడ గమన, శివ స్తోత్రం, ఆలోకయెహ్, బిందుమాలిని తిల్లాన అంశాలను ప్రదర్శించి కళాకారులూ శ్రీవిద్య, శాన్వి, పవిత్ర, స్నేహ, దీప్తి, హిమజ, హర్షిత, రోహన్, శ్రీమయి మొదలైనవారు మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకామమును పేర్చి సందర్శకులతో ఆడుకున్నారు.

## బతుకమ్మ పండుగ సంబరాలు




**- నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 ( నిజం చెపుతాం ) : - నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యం తో కలిసిమెలిసి ఆనందంగా జీవించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా మహిళా సోదరిమణులు బంధుమిత్రులతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటారు. అందరికీ దేవి నవరాత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మను కాలనీలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమై ఉంటుందని అన్నారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి చిహ్నం అని అన్నారు. కాలనీలోని ఆడపడుచులందరూ సాంప్రదాయ బద్ధంగా కూడి ఆటల పాటలతో ఎంగిలిపూల బతుకమ్మను ఐక్యమత్యంతో ఘనంగా నిర్వహించడం చూడడానికి కన్నుల పండుగ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్పారెడ్డి, అనురాధ యాదవ్, సంధ్యా యాదవ్, అశ్విని, అనిత, సత్తెమ్మ, కవిత, పూర్ణ నాయక్, మమతారెడ్డి, గంగమ్మ, శ్యామల, దివ్య, రాధిక, నీలమ్మ, యమునమ్మ, లక్ష్మి, పద్మమ్మ, కలమ్మ, బుజ్జమ్మ, సుధారాణి, వనిత, సుజాత, లతా రాణి, లావణ్య, సుజాత, సుధారాణి, కృష్ణవేణి, శంకరమ్మ, సుగుణ, సువర్ణ, జగమ్మ, కమలమ్మ, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, లాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, బేరి చంద్రశేఖర్ యాదవ్, లవణాచారి, భేరి సాయి కిరణ్ యాదవ్, అశోక్, సాయిచంద్ పైల్వాన్, వినయ్ గాంధీ, అనిల్ , చిన్న, రాఘవేందర్, మహేష్, కృష్ణ, కుమార్, కిరణ్, మరియు అసోసియేషన్ సభ్యులు కాలనీ పెద్దలు మహిళా సంఘాలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## ఫార్మాలో ఒక్క రైతును నష్టపోనివ్వం...

**- జెన్నాయిగూడ దళితులకు లే అవుట్ అభివృద్ధి చేసిన స్థలాలు ఇస్తాం.**
**- పరిహారం ఇచ్చాకే పనులు మొదలు పెడతాము.**
**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, అక్టోబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన రైతులకు అందరికీ తగిన న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కందుకూరు మండల రైతులు, రావిరాల జన్నాయిగూడెం రైతులు తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నీ ఆయా గ్రామాల రైతులు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు.టీజీ ఐసీసీ అధికారులు, స్థానిక నాయకులతో చర్చించి ప్రభుత్వం తీసుకున్న భూములకు పరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.గతంలో ఇచ్చిన పట్టాలు, అభివృద్ధిపై పేదలకు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు.గత ప్రభుత్వంలో ఎవరైనా ఇల్లీగల్ గా స్థలాలు పొందినా వారిని గుర్తించి లిస్ట్ నుంచి తొలగించాలని కేఎల్ఆర్ ఆదేశించారు.20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న జెన్నాయిగూడ భూనిర్వాసితులకు ఒకే చోట ప్లాటింగ్ చేసి ఇచ్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కందుకూరు మండలం 4 గ్రామాల్లో ఫార్మాలో భూములు కోల్పోయిన వారికి ప్లాట్లు, పరిహారం వచ్చేలా చూడాలని కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి, బొక్క జంగారెడ్డికి ఆయన సూచించారు. అందుకు సంబంధించిన లీగల్, ప్రభుత్వ పరమైన సమస్యలపై దృష్టి పెట్టి ఫార్మా రైతులకు అండగా ఉండాలని ఆయన చెప్పారు.అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన నియోజకవర్గం ప్రజలతో మమేకం అయ్యారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని సమస్యలు లేని మహేశ్వరం గా కావాలని ఆయన ఆకాంక్షించారు.

## శరన్నవరాత్రి ప్రత్యేక పూజలో పాల్గొన్న కరోల్ల భానుచందు శివలీల దంపతులు



మహేశ్వరం, అక్టోబర్ 3, నిజం, న్యూస్ ప్రతినిధి: శ్రీ శివగంగా రాజరాజేశ్వరి రాజారాజేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవాలు మొదటి రోజు కాత్యాయనీ అలంకరణ లో అమ్మ వారు భక్తులకి ప్రత్యేక దర్శనం ఇచ్చారు. గురువారం నిర్వహించిన హోమం లో కరోళ్ల భాను చందు శివలిలా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయ చేర్మన్ అల్లే కుమార్ , మాజీ చెర్మన్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కరోళ్ల రాములు, పాండు, నరేష్,ఆలయ ఈఓ మురళి కృష్ణ, అర్చకులు రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు

**- పాత్రికేయులు ఐక్యంగా, పేదలకు ఆదర్శంగా నిలవాలి.**
**- ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి.**



మహేశ్వరం, అక్టోబర్ 3, నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులు పేదలకు ఆదర్శంగా నిలవాలని రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు ఒత్తుల రఘుపతి అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో నీ నియోజకవర్గంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వా నికి తెలియజేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పనిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యమత్యంగా సమిష్టిగా కలిసి పని చేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేస్తూ పేద వర్గాల సమస్యలను పరిష్కరించే దిశగా వార్తలు రాయాలని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు రాసిన రాతల వల్లనే నేడు ఎంతోమంది నాయకులుగా ఎదిగారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులు సమాజానికి ఒక దిక్సూచిగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు కృష్ణ, జగన్ రెడ్డి, కే.రాజ్ కుమార్, గంజి వెంకటేష్ , కబీర్, తడక నరసింహ, రాజేశ్వరి, చంద్రశేఖర్ , పాలకుర్ల వెంకటేష్, నాగేష్, రాము, శేఖర్, శివ, రాజేష్, శ్రీను, బంటు వెంకటేష్, ప్రభాకర్, భాస్కర్, బీమ్ లాల్, కర్ణాకర్, ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో భారీ అంతస్తులు

**- యల్ టి ఆర్, పి ఓ టి, 1/70 చట్టాలకి విరుద్ధంగా కట్టడాలు.**
**- టిఎస్ పిఆర్ చట్టం 2018, పెస చట్టం 1996, లు ఉన్న అక్రమకట్టాడాల జోరు.**
**- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా మణుగూరు నుండి కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన జి.వి. మాల్ షాపింగ్ కాంప్లెక్స్ పేరుతో భూ బదలాయింపు నిరోధక చట్టం 1/59, 1/70 చట్ట నిబంధనలు వర్తించే భూ భాగంలో టిఎస్ పిఆర్ చట్టం 2018, పెస చట్టం 1996, ప్రకారం అధికారుల వద్ద నుండి తహశీల్దార్ పర్యవేక్షణ చేసి, సుమోటోగా యల్టిఆర్ చట్టం ప్రకారం కెదులు నమోదు చెయ్యాల్సి ఉండగా కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. సంబంధిత గ్రామపంచాయితీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ సెక్రెటరీ, సిబ్బంది అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయడం, తొలగించడం చెయ్యాల్సి ఉన్న కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లో అలసత్వం ప్రదర్శించడం వలన ఇటువంటి అక్రమ నిర్మాణాలు అనేకం జరుగుతున్నాయి. ఇది పూర్తిగా ఏజెన్సీ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది అని తెలియజేశారు.జి.వి. మాల్ షాపింగ్ కాంప్లెక్స్,మణుగూరు నుండి కొత్తగూడెం ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వ స్థలం రెవిన్యూ సర్వే నం 138 నందు అక్రమంగా నిర్మాణాలు నిర్మించి, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బిజినెస్ (వ్యాపార) లైసెన్సులు తీసుకుని వ్యాపార లావాదేవీలు చేస్తున్న గిరిజనేతరుల పైన ఇకనైనా జిల్లాయంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నాయకుడు సోడె రవి కుమార్ దొర కోరారు.అక్రమంగా మణుగూరు మండలంలోని సమితి సింగారం, మల్లారం రెవెన్యూ గ్రామ పరిధిలో ని ప్రభుత్వ భూములు, గిరిజనుల భూములలో 1359 పసలి, యల్ టి ఆర్ 1959, 1/70, పెస చట్టం 1996, టిఎస్ పిఆర్ చట్టం 2018, ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేసి, చేస్తున్న వ్యాపారాల పేరుతో భవన సముదాయాలు నిర్మిస్తున్న గిరిజననేతరులపై తక్షణమే తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు యల్ టి ఆర్ చట్టాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించినందుకు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, గిరిజననేతరులకు అక్రమ పద్ధతిలో ఇంటి పన్ను, కరెంటు మీటర్, వ్యాపార లైసెన్సులు ఇచ్చి సహకరించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని ఏజెన్సీ చట్టాలు, నిబంధనలను పటిష్టముగా అమలు చెయ్యాలనిఆదివాసీ నాయకుడు సోడె రవికుమార్ దొర కోరడంమైనది.

## డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్

అక్టోబర్ :3:(నిజం చెబుతాం న్యూస్)బీ పాల్వంచబీరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ లో భాగంగా జిల్లాకు కేటాయించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్రమోహన్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు మరియు ఇల్లందు మండలం పూబల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ కార్డు సర్వేను అధికారులకు తగు సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమాచారం ఆధారంగా అధికారులు చేస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలట్ సర్వే ని పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఒక్క కుటుంబం వివరాలు తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించాలన్నారు.ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు.అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో మొబైల్ ఫోన్ లో ఫోటో తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



మహేశ్వరం, అక్టోబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి: ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా మహేశ్వరం శివగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొనే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో శివగంగా దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, అల్లే బిక్షపతి, మల్లేష్, శ్రీశైలం ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి వెంకటమ్మ కు గణ నివాళులు...



మహేశ్వరం, అక్టోబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మర్రి హనుమంతరెడ్డి మాతృ మూర్తి వెంకటమ్మ చిత్ర పటానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గణ నివాళి అర్పించారు.నాదర్ గుల్ లోని తోట యట్టారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన దశదిన కర్మలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. హనుమంత్ రెడ్డి మాతృమూర్తి ఆత్మకు శాంతి కలగాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మర్రి లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, పెత్తుల ఆనందరెడ్డి, బంగారు ఆశోక్, శేఖర్, వెంకటేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి, సుభాన్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 03 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి డివిజన్ గుల్ మొహర్ పార్క్ లోని రావున్ ఇంటర్నేషనల్ స్కూల్ కమ్యూనిటీ హేల్పర్స్ పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు..నర్సరి,ఎల్.కే.జియుకేజి చిన్నారులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు చిన్నారులు వ్యవసాయం, వైద్యం రంగం పోలిస్ వ్యవస్థలను వివరిస్తు దుస్తులు ధరించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యంతో పాటు పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూలును సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న ఏసు



సత్తుపల్లి అక్టోబర్....3(నిజం చెప్తాం/) ఖమ్మం జిల్లా మల్లాడ మండలం బిల్లుపాడు జగన్నాధపురం గ్రామంలో అంగన్వాడి స్కూలును సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ ఇంచార్జ్ చిన్న ఏసు అక్కడ పని చేస్తున్నటువంటి అంగన్వాడి టీచర్స్ ఆయాతో ఒక పది నిమిషాలు డిస్కషన్ చేయడం జరిగింది వాతావరణం అనుకూలంగా లేని కారణం చేత పిల్లలను తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు ఆహార పదార్థాలు తీసుకునేటప్పుడు పాత్రలను పరిశు భ్రంగా కడగాలి అదేవిధంగా పాలు గుడ్లు టయానికి పెట్టాలి ఆటలాడే టైంలో ఆటలాడించాలి అలా కొన్నిచోట్ల జరగటం లేదు అందుచేత మీరు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి. అదేవిధంగా గర్భిణీ స్త్రీలను బాలింతలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. వాళ్లకే ఇచ్చే పాలు గుడ్లు ఇండ్లకు ఎకోకుండా స్కూల్ కాడికి వచ్చి గుడ్లు తిని పాలు తాగాలి అదేవిధంగా వాళ్లకి చెప్పాలి చాలామంది అంగన్వాడీ టీచర్స్ కూడా ఆయా కూడా ఉడకబెట్టడం ఇబ్బంది అవుతుందని పాలు గుడ్లు ఇంటికి పంపిస్తున్నారు వాళ్లు ఒకేరోజు అవి అన్ని తినేస్తున్నారు పాలు కూడా తాగుతున్నారు అందుచేత స్కూల్లోనే తినే విధంగా చేయాలి

## సీతారామ ప్రాజెక్ట్ మెగా కంపెనీ మొండి వైఖరి మానుకోవాలి

**- మెగా కంపెనీ నుండి తొలగించిన ఫాల్కన్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**
**- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో సీతారామపురం గ్రామం సీతారామ ప్రాజెక్ట్ నందు గత మూడేళ్లుగా మెగా కంపెనీ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కార్మికులను ఎలాంటి సమాచారం లేకుండా వారిని తొలగించటం గ వు న ర్హ ం, అ హ ం కా ర వు అధికారమో,వత్తిడి ఉద్రిక్తతతో కూడిన విధులలైన అనుకువగా చేస్తుపోతున్న కార్మికుల పై ఆధిపత్యం చూపిస్తున్న,సీతారామ ప్రాజెక్ట్ యాజమాన్యం ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి లేదంటే, సీతారాంపురం పంప్ హౌస్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అప్పటికి వినిపించుకోకపోతే, హైదరాబాదులో ఉన్న మెగా కంపెనీ హెడ్ ఆఫీసును పెద్ద ఎత్తున కార్మికులతో ముట్టడిస్తామని వారిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు,మెగా కంపెనీ బాధితులు, తదితరులు పాల్గొన్నారు..